



కీర్తనలు


భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

విజయ మంగళం-మధుర భక్తి గీతాలు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 99029990036088

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

విజయ మంగళమ్

(మధురభక్తి గీతములు)



కూర్పు :

పి. దుర్గారావు, యం. ఏ. యల్.

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ. శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆ గ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహితవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు. కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు. రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. త్రీం పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారు వ్యాధిగ్రస్తులైరి. వారి స్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనివెళ్ళి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తిగేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధభరితములను, పూవులుగా నేరి మాలగా గ్రుచ్చితిని. వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణకర్త.

ఎన్నాళ్ళ నుండియో

ఎన్నాళ్ళనుండియో నిన్నుఁ జూడాలనుచు
కనులు కాయలుకాచెఁ గనిపించవేమయ్యా,
నా హృదయ కుసుమమును నమ్మి యర్పించితిని
నా మీద దయలేద? నన్నుఁ గావ రావ?

దుక్కలెన్నున్నవో సూటిగా నేనన్ని
పూలు తెచ్చి నీకుఁ బూజ జేసితిని
నా భక్తి నచ్చదో, నన్నుఁ మెచ్చవెందుకో,
నా మీద రావేల, నవరాగ సుధలు,

కోటిరేకలు విరియు కొలని నెత్తమ్మివలె
నీ సన్నిధిని మదిని నిలిపియుంచితిని,
శ్రీ చరణములు మోపి చిలికించి నీకరుణ
నన్నుఁ నీలా జేస్కొని నాన దరిజేర్చు,

ఏనాటి విరహమో, ఈ ప్రేమ యావంపు,
జన్మ జన్మలనుండి జాలువారినది,
కోటి జన్మలగీతి, కోటి జన్మలవీణ
పాడుచూ మీటుచూ పయనించుచుంటి,

నీవనంతుడవయ్యా నిఖిల లోకములకు
చపల చంచల నే జడుడ మాధవహ
ఎన్ని జన్మలుగాని యెన్ని యుగములుగాని
నీ ధ్యానమును సలిపి నీపూజ సేతు,

నే విసువు జెందను, నే కలతఁ బొందను,
ప్రియ దర్శనముకొరకుఁ ప్రీతి వీక్షింతు,

మధురమైన నీదు రూపు

మధురమైన నీదురూపు మఱపురాదు ఎందుచేత,
నిలయమైన నాదు హృదిని నిలుచునేల నీదుమూర్తి।

లోకరీతి మఱచిపోతి లోకులనిల మఱచిపోతి
కానిపించు జగతిలీల కలగ నాకు గానిపించు,
నేనెవరినొ తెలుపలేను నిజము నాకు స్మృతులులేవు
నీదు రూపు నాదుకనుల నిజమయిన సజీవమూర్తి।

చిత్రమందు నీదురూపు చిత్రమువలె నే దలచను
ఆత్మజనుని వలెనుదలచి యాత్మహోన వినతిసేతు।
నిఖిల జగతిపోకడలను నీరసముగ దలచుచుందు
నినుగుఱించి దలచుటూహ నిజమయిన సువాస్తవంబు।

మూర్తియెదుట నిలిచి నీదు మోహనమృదు గానముంతొ
విమలమైన గీతిపాడి వీణమీటి నటనసేతు,
మూర్తికెదిరి నాట్యమాడు ముగ్ధలలిత యభినయమును
నా కదలిక లాగిపోవు నన్ను మూర్ఛ ముంచి వేయు।

కొలకులందు తొంగిజూచు కోటి దివ్యప్రభలతోడ
నిర్మలమగు నీటియందు నీదుమూర్తి గానిపించు।
నీదురూపు నిజమదేమొ। నేను నిజము కానదేమొ।
జలము అలలు కల్పితమగు ఛాయ నీదు వాస్తవంబా।

నాదురూపు నీదనీద నరచికదులు ప్రతిబింబము
నిన్నుఁ జూచి పులకరింతు, నిన్నుఁ దలచి మురిసిపోదు
నీవు నిజము నీద నిజము నిజము నాకు శాంతిలేదు,
నీదయందు నిదురలేపి నిలిచినపుడె నాకుశాంతి।

అలసి యలసి పలుకలేను !

అలసి యలసి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

ఆటుపోటు అలలవోలె ఆత్మవిభుడ, యని పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మరచగలవా,
అందులకిటు మౌనముగను సుందరముగ తెలియజేతు
అంబుజపత్ర హిమబిందువు జారికొలను కదలనటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయనుపల దయగలుగదు వినియుగూడ
మూగివోలె పలుకులేక మూగసైగ తెలిపెదనిక
ఉదయపవన వీచికలతొ ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులందర గుండెలవియ పెద్దకేక లేసితిగద,
మాటమంతి లేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకొఱకయి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ తెలిపెదనిక
మౌని లోకరీతి నాడి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావకుడను నిరసమేల స్వామి, నాకా
ఎడమె నాకృ- సుదినమందు నేకమగుదు విన్నుపొంది
నీ సుహర్ష జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదిసముప నేమదియెన్న, అలుకభావ మెటులటుగునా,

యుగయుగముల నుండి

యుగయుగములనుండి నీదు పాట పాడుచుంటినిగద
యుగయుగములనుండి నీదు బాట వెదకుచుంటినిగద

వీణమీటి పాటపాడి వీధులన్ని దిరుగుచుంటి
మనిషిమనిషి ముఖములారసి మఠాల మఠాల యరుగుచుంటి
నీదు జాడ గనినవారు నిఖిలమందు గానరారు,
వీణతీగె తెగెనిటుగను స్వనములందు లయదప్పెను,

సాగి మన కలిసియున్న సరిత యెటుల వేఱుపడెను
కలిసియున్న మనకు నాడు గలిగెనెటుల వేఱుబాటు?
ప్రకృతియందు లేనివిధుల ప్రవృత్త మెటులంటె మనకు?
అంతులేని యీ పయనపు టంతమెప్పుడు జరుగనౌకద,

ఒక్కటియయి యున్న మనకు ముక్కలైన నేటిమనకు
ఎంతకాల మెన్నినాళ్ళ ఈ వియోగ విరహయాత్ర?
చీకటింట లద్దుపరిచె చిత్తములను కోలుపోతి
మనము మరల కలువమేమొ? మన మనసుల అతుకవేమొ,

నిన్ను జేర నిన్ను బొంద నిర్మలమగు భక్తినిలిపి
పగలు రాత్రి క్షణము క్షణము పరవశమున నిలుచుచుంటి
విరుద నీరమనుపదిలి నిరసించి పోతినయ్య
అభిరక్షణ మిడియె నన్ను నాదరించి దీవెనిమ్మ,

పర్వతముస పాదరుహుల ధరణిచేర కెటులనుండు?
భువిని మొలచు పూలమొక్క పూవుపూచు కెటులనుండు?
కలుమేఘపుటలి - వర్షధార కురియునటుల నీవు
కరుణగలిగి దీనుని పను కనికరించు వొక్కనాడు,

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి.

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు. కాని భారత భాగవత రామాయణాది మహా గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. స్త్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాధుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గుణకీర్తన అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని. వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని.

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును.

విధేయుడు,

ప్రచురణ కర్త.

నాదు హృదిని భ్రమణమాయె

నాదుహృదిని భ్రమణమాయె, నామనమున భ్రాంతిగలిగె,
ఎదిజరిగెనో నాదుమదిని ఇదియిదియని తెలుపలేను.

నిన్నుతేర కాంతచేసి నిర్మలముగ మనమునిలుప
ఎట్టివింత నామనమున నీదెబాపగ వలన లేదు
చిత్రముగను లోకమంత శిల్పమువలె గానిపించు
కానలేదు ఉన్నదంత కానిపించు లేదిదేరా,

నింగినీలి యాకసమున నీలపద్మ దృష్టి నిన్ను గాంచ
నీలిమేఘ పటలియందు నీదురూపు జాడయందు
నేను కనులు కలిపి నిలిచి నిఖిలమంత మఱచిపోదు
లోకమంత నన్ను జూచి లోలదనుచు పరిహసించు,

మావికొమ్మనుండి వచ్చు మధురగీతికలను వినుచు
నీదు మురళిస్వనములనుచు నిలిచి వేడుకలర విందు
అటులనేను పరవసించి యాస్వనముల వినుచునుండ
పిచ్చిపట్టె ననుచు జనులు వచ్చి చుట్టుమూగుచుండ్రు,
స్థావరములు జంగమములు జగతినుండు సర్వములను
నీదు రూపములకువోలె నిలుచునేల నాదుకనుల?
ఎట్టిశబ్ద మేస్వనములు ఎచటవినిన నాదుచెవుల
మధురమురళి స్వనములవలె మదికిదోచు తెలుపవేల?

నిజము నాదు మతి భ్రమించె నీకొఱకయి యీ చపలము
నామనమున నిజము నీవు నవజ్యోతిగ వెలసితివిటు
చిత్రమువలె సతికితివు శిలవలె మదినిలిచితివు
నీలా నేను గలియువఱకు నీరసింతు చపలదనయి,

నా తెనుగున వ్రాయుచుంటి !

నా తెనుగున వ్రాయుచుంటి, నా మనసును దెలుపుచుంటి,
నేను బొందు ననుభవముల నీకు లేఖ వ్రాయుచుంటి,

కోటికోటి లోకములిల కోర్కెలెన్నొ సంబరములు
జగమునందు జీవులెన్నొ జడములెన్నొ లోకమందు
ఎన్నొపనులు నీకు నేను సున్నితముగ నొప్పుకుందు
ఎన్ని లేఖలని గలియెదవు, ఎన్ని వినతులను వినియెదు,

కోటికోటి ప్రజలు నిన్ను గోరి పూజ చేయుచుంద్రు
వేనవేల వినతుల నిను వేదనలను జుట్టుముట్టి
బంధనముల ప్రేమముడులఁ బరగ నిన్నుఁ గదలనీరు
ఇటుల నెంతమందిచేతఁ బిదుమల బడుచుంటివొ గద,

అరనిముసము శాంతిలేదు ఔను నాకు విది తెలియును
మౌనమూనవెపుడు నీదు మది యెప్పుడును బరువులెత్తు,
ఎచటనేది తీర్చవలెనొ, ఎచట నేది గూర్చవలెనొ,
నటనసూత్రధారి వీవు, నడిపెదవిటు లోకములను,

కల్పనలను నేర్చికూర్చి కథలనెన్నొ యల్లితి గద
మర్మమంత కథల నాదు మనసులోని మర్మము గద
అసలుకథను జూపవెపుడు ఆశయేమొ బదుచెకాని
తెరను మూసియుంతు వెపుడు, తీయవుగద యొన్నటికిని,

మాధవుడవు, మనిషి నేను మరులుకొనుచు తిరుగుచుంటి
మందొ మాకొ బెట్టితివు మరపుకొంటి వీవు స్వామి
నీ ప్రేమలు నన్ను దడిపె, నీ దలపులు నన్నుఁ గలచె
నా తలపులు నంతమవగ నన్ను నీలో గలుపుకొనుము,

ఈ విషాద గీతిక లిక

ఈ విషాద గీతికలిక నెన్నిమార్లు పాడను ప్రభూ!
పాడిపాడి విసువుబుట్టె పాటవినగ విసువులేర!

జగతియంత నణువణువున జరుగుమార్పు లెల్లపుడును
ప్రాతక్రొత్త మార్పులంచు పరువులెత్తు ప్రతిక్షణమున
నానలిపిన పాపమేమొ! నాలో మార్పు దేవెపుడును
ఎంతకాల మిట్టు లొగులుచు చింతచేసి రుదనచేతు!

కొమ్మలన్ని చిగురుదొడుగు గుబురుగ పూలెన్నొపూయు
విరులు మధువులొలుకుచుండు విరివిగ షట్పదుల రాల్పు
నా మనసున విరులులేవు నవ్యకాంతి ప్రభలులేవు
నేలగూలు ప్రూనివలెను నేనుగలను జడునివోలె

నల్లరాళ్ళు గిరులదొరలు నలిగి పలిగి ప్రక్కలగును
ముద్దులొలుక నునుపుదారి ముసలివోలె మార్పుచెందు
నల్లరాళ్ళు మార్పుచెందు నాలొనుంత మార్పురాదు
భూమిలోని లోహమువలె పుడమిపైని నేనుగలను

మార్పునొందు నదులు గిరులు మారు సకల కాననములు
లంకలెన్నొ నీటబుట్టు లంకలెన్నొ నీటమునుగు
సాగరమున దరులుమారు సరిగ క్రొత్త ద్వీపములతొ
అటుల మార్పుచెందనేమొ! యిటుల గడిచిపోదునేమొ!

చేతనములు జడములు విల ప్రాతక్రొత్త మార్పులేల!
జగతిగొడవలేలనాకు! జడుడనైతి విసువరించి
ఈ విషాద విరహగీతి వింకఁ బాడలేను స్వామి!
నన్ను లీలా గలుపుకొనుము నన్నుఁ క్రొత్తవానిఁజేయి

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నా వినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియు నింతె, అదియు నంతె, యెన్నటికిని యంతమగునొ,

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలు వెనుక రాత్రి జరుగు వరగ రాత్రి వెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత, వంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్క రీతిఁ జరగు చుందునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటుల గడువ వరగమిగుల సమయమెప్పుడు?
నీదు రక్తిఁ బ్రొద్దుగ్రుంకు నీదు రక్తిఁ దెల్లవారు

కానరాదువెపు దురయమెందు? పద్మ మెప్పుడు వికసమొందు?
చందమామ నిందు తెరలు జగతి నిందు తెనము నమొ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్త భ్రమదమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి యాతురయితిని

క్రమ్ముకొనియె దేహమంత మూర్ఛ మాయె నాదు మనసు
నిన్ను గొందు వెదనలతో నిన్ని వేళ లెన్ని గొంటి
ఏలయింత తానరావు? ఇంకనేల ముందు వెనుక?
నాదు మనము నీకనేమి వలపుగంటొ తెలుపరాద?

మనము మూఢుడారనంచు మతిని భ్రమల గలదాయెమొ
దాని మూర్తి నడతునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
ఛలనలు సేయుదాను నీవిటు మది దలపదగున?
ఇంత దూర మొచ్చితిగద యింక నిన్ను జేరెదనుమ.

చిన్నతనము నుండి నేను

చిన్నతనమునుండి నేను చెలగి దాస్యవృత్తినుంటి
దాసుగ నను నెంచవయ్య దయదలచకు సుంతయైన

మందిరమును నూడ్చుమన్న మనసులోంగ శుద్ధిచేతు
కంచపాత్ర యుద్ధరిణుల పంకిలమును దొలగచేతు
కరగి కోటిసూర్యప్రభల కౌస్తుభమును దుడువజాల
పాదుకలను దుడువుమన్న భక్తిమీర దుడుతునెపుడు।

ఆలయమును దుడువుమన్న యరనిమిషములోన దుడుతు
తిరుమణి తిరుచూర్ణములతో సుందరముగ నలరచేతు
మణులతాపు స్వర్ణరత్న మణికిరీటమును స్పృశింప
వెలిచెమటలు వాయునటుల విరుల చామరము విసరెద।

భోగపాత్రలన్ని ద్రోమి పూర్ణకుంభముల నమర్చి
అర్చకులకు వినయుడనయి యన్నిపనులు చేయువాడ
మధురస ఘృత మిశ్రభక్ష్య మహాతస్థాలి జాడకాల
పాదపాద్య సలిలములను పరుగులెత్తి యందచేతు।

మల్లె జాజి చంపకముల మాలగ్రుచ్చి దెచ్చివేతు
దేవతులసి బిల్వదళము దెచ్చిభక్తి మ్రొక్కులిడుదు
మహిమచిందు వైజయంతి మాలమెడను వేయజాల
విరివిపువ్వులను వినరి భక్తి విభూషలనయి యుంచగలను

దాస్యభక్తు రగుదుస్వామి దాస్యవృత్తి దెలియు నాకు
దాసుడనయి సేవచేతు దయదలపకు నాజ్ఞలిమ్ము
నాదు మనసు తెల్లదనము నవనవలవి దెలియునీకు
తయనుదలచి కరుణజూపు దాసులందు దాసుగ నను

అలిగి యీఅలిగి పలుకవేమి !

అలిగి యీఅలిగి పలుకవేమి, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

అటుపోటు అలలవోలె ఆత్మవిభుడ, యని పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మఱచెదవా,
అందుకేను మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారిపోను కదలునటుల,

పెనుతుఫాను గాలివలెను పెళపెళమని పిలిచితిగద,
దరికిరావా నా యఱుపులు దయగలుగదు వినియుగూడ
మూగవోలె పలుకులేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలో ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నివర్షములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో పిక్కటిల్లి రోదనములు తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ నిలిచెదనిక
మావి లేతరీతి నాటి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావతరను వినవదేల స్వామి, నాతో
ఏదియో నొక్క సుదినమందు నేకమగుదు విన్నుబొంది
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియె మన నేమదియెను, అలుకమాని పలుకుటగునా,

- [illegible]

ఓరిమి బహుదూరమేగె

ఓరిమి బహుదూరమేగె ఓపిక యిక లేదు నాకు
చంచలమయిపోయె మనసు చలిత కదలి తరగలవలె

గిరిశిఖరమునుండి దూకు ఝరణివలెను దూకుచుంటి
చెదిరిపోదు శిలనుదాకి చెలగి వేయిధారలవగ
నిలువలేనుమతి నను నిలువరు నిలువనుంచక తిరిగిచూచి
వినువీకొలకు నేగుచుంటి వేయివేయి కణములవగ

ఆకసమున మేఘమువలె సాగుచుంటి పరువులెత్తి
స్థిరములేక నేగుచుంటి చివరకు నిక నేమగుదునొ,
ఆగుమనుచు నాపకు నను ఆగనింక క్షణమునిలిచి
తిరిగితిరిగి నేలవ్రాలి యుంగిపోదు కరిగిపోదు

ఉల్కవలెను రాలుచుంటి నుర్విపైని నింగినుండి
అస్థిరతను గోలుపోయి యసలు మాయమైన యటుల
పతనమగుదునని యిక నను భయముపెట్టి పలుకబోకు
పతనమగునె నాగమనము సమలాలేవు లోకమందు

నాదుదారి నేనరసెద నను నిలుపకు నడ్డునిలిచి
సందియముల వలదనాదు కందినదిటు నాదుగీత
నావిరహము, నాతలపులు నాదుబాధ యెటుల దెలియు?
మౌనివాయె నీవుగుహల మాటలేని మూగివాయె

అట్లనుచు హితవుచెప్పి యరసిబాధ సేయబోకు
కరుణగాధ లాదినాదు కరుగవేమి సుంతయైన
చంచలమయి సుడులు తిరిగి చలితకదలి తరగలవలె
మనసయినది వేదనలతొ మరి నీవిక లొమ్మువాయె

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిజేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖమీయ అరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగజేయు
దరికిజేర దూరమేగి జరిగి నన్ను చింతబఱచు

నరుడుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అలవిగాని యాతనలతో యాత్ర ముగియదెందుచేత,
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటో మాయమగును

జీవి నడచు మార్గమందు చీకటిపడువఱకు జ్యోతి
వెలుగుకిరణ మందుకొనగ విసుగులేక పయనమైతి
కాంత పర్ణ కుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్నకొలది జరిగి నను దూరము జేయుచుండు!

నీటిలోని చేపవలెను నిలువక నెట యీదులాడి
చేతులవిసెగాని దరికి జేరలేక విఫలునైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి జేరుచున్నకొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకేల? యీ ప్రయాణ లెందుకిటుల?
నరుడు బొందు నాకలవిల నరుడు ద్రుంచుకొందు కిటుల?
నరుని బిచ్చవానిజేసి నటుడ నలుపులీల లేమొ?
ఈలీలల యంతమాపి విలయమొసగి కరుణగావు,

ఒకటి మనసు నూహజేసి

ఒకటి మనసు నూహజేసి ఒకటిచేతు నెందుకిటుల,
దారినొకటి నడువదలచి దారి వేఱు నడతునేల,

రాత్రి నిదురబోవువేళ రహినిమీర నిటుల దలతు
చీకటుండ నిదురలేచి క్రమముగను విధులదీర్చి
సంధ్యలోనె పరమలమతి జపముసేయ మదిదలంతు
నిశ్చయమది యెటులబోయె నిర్ణయమది జరుగదాయె,

స్నానమాచరించి వేగ జపముసేయ గూర్చుచుందు
మాల నేను త్రిప్పుచుండ మనసుయేవో కలలుగనును
మాల చేత దిరుగుచుండు మంత్రమేదొ చదువుచుందు
మనసుమాత్ర మెటకొనేగి మలుపులందు దిరుగుచుండు.

పూలుదెచ్చి మాలగ్రుచ్చి పూజసేయ మదినిదలతు
పూలమాల గ్రుచ్చ నాకు పూనికేది తీరికేది,
మనసు తలపు నిజముకాదు, మాల గ్రుచ్చుటలు జరుగదు
మాల రేపు గ్రుత్తునంచు మదిని దృప్తి నెందుచుందు.

సంధ్యవేళ గుడికి వెడలి స్వామిదర్శనమును చేయ
బోవెలందు భక్తజనుల గూడియుండగను దలంతు
దేవళమున కేగనైతి, దేవునిగని గొలువనైతి
ఎటులమారె నగటితలపు, ఇంతలోనె యెంతమార్పు,

ఆదితప్పువాడ నేను అందువలన యిటుల నీవు
యాతనలను కలచి నన్ను నాపదలను ముంచితివు
నీవు నన్ను బ్రోవకునికి నిజమదేమొ తెలిసికొంటి
మానవుడను స్వామి। నన్ను మన్ననలను దయదలపుము।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమఱ్ఱి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. శ్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాధుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

ఇంక నేల నీకు నాకు?

ఇంక నేల నీకు నాకు యీ జగడము రేపు మాపు?
ఇపుడె తేల్చివేసి చెపుమ। యేదో యొకటి నిర్ణయముగ।

నిన్నె నమ్మి నీకొఱకయి నిర్జనముల కేగుదెంచి
బంధు మిత్ర జనుల నొదిలి పరగ దూర మొచ్చితినిటు
ఎవరులేరు, వనపథములు। ఇంకనైన గనవదు ప్రభు।
నమ్మువారి నొవ్వఁజేయ నవ్వులాటు కాద నీకు?

జగతి సర్వసుఖము లొదలి జాగృతినయి మాయ దెలిసి
సర్వబంధములను ద్రుంచి సరగున నిటు వచ్చితేను
దివానిశి। నిదురమాని నీకొఱకయి మేలుకొంటి
మానగింపనేల స్వామి? మొఱలు నాదు వినగరావ?

కలవటంచు లేవటంచు కలిగి జనులు బలుకుచుండ్రు
కలవా। లేవా। నీకయి యాటు కలతఁజెందె నా హృదయము
కలవటంచు తలఁపుతోనె కలిగియుంటి దీనుఁడనయి
ఉన్న నొక్కసారి వచ్చి నన్ను గనబడుచుపోవ?

భక్తజనులు వెతలనంద బరగ సంతసింతువేల?
నాకుమాత్ర మిది గనుగొన నవ్వులాటు గోచరించు।
నీకుమాత్ర మిద్ది తగున? నీదు మోము చిన్నఁబోద?
నా కొఱకు కాదుస్వామి। నీకొఱకయి నన్ను బ్రోవు।

అంతకోట్లు యెన్నొ నీదు నాజ్ఞలందు మెలగుచుండు
జీవకోటియంత నీదు భావములను ననుసరించు
నీకు జూడ పరమణువును నిన్నె గోరు భక్తుఁడగద।
నాదుకోర్కె మన్నించి నన్ను జేర్చు సత్యమందు।

ఎంతదూర మీ పయనమం ?

ఎంతదూర మీపయనము? ఎంతకాల మీ ప్రయాణము?
చెలగి హర్ష శోకములతొ అలసితివి ఎన్నినాళ్లు?

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్నుచేరి తనువు పరిమళించు వేళ,
క్షణము నిలిచి తనువుతలచి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుండు।

నింగిపీలి మేఘమువలె నిలిచి తిరుగు నాద్రితటన
హృదయవీధి మెరుపు మెరసి సదయహృదయ దయ్యెదవిక
తనువు రేఖచి జూచుసరికి తనుమరుగయి దాగెదవెటొ
కంటనీటి శోకములను గరిగి భూమి దడుపుచుండు

పురమిరూపుదాల్చి నేను పులకరించి జూచుసరికి
నీలమేఘ శ్యామువవలె నింగి నాట్యమాడెదుగద
నాపుతేరి సేదదీర్చి దయనుతలప వెందుచేత,
మాతమంతి వలపుతోని తగవిప్రణయ మెందులకిక,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు తోవు నాదు
వీతరూపు దాల్చినన్ను వీతవెందుకేల స్వామి,
దారికాచి యద్దునిలచి దయనుతలప వేరులకిటు,
ఎందుకింక నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగవుతేదు నీకు నాకు
నీవు నేను నేను నేను అనుకొనుటయె నాదు తప్పు
అగ్గుచుండు మనస్సు నిన్ను నారుటయట జూడదగున,
సంయదున్న నిన్ను కంటతోడ జూడదగున,
నేతలెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు కరములివి,

సారహీనమైన జగతి !

సారహీనమైన జగతి సరసముగను బ్రదుకలేను
తగవులేని జీవిలేదు, తరచిచూడ లోకమందు

ఒకరి తోటి తగవులేక నానరగ తృణములను మేయు
లేడిఁ జూచి వేటగాడు వాడిబాణమేసి గూల్చె
మృగము గాఢ వేదనలతొ మృతినిజెందు ననువులాడితి
విషకలుషిత ఘటనలనిల విస్మయమగు నాకుఁజూడ

నరుని జోలిమాలిలేక నదుల జలల నీదులాడు
మత్స్యములను చంపబూని మనిషి గాలమేసి బట్టు
విడిచి నీరు మీనమదలి విరహిణివలె తల్లడిల్లు
కరుణహీనమైన నరుని కార్యమేమి మెచ్చలేను.

నింగి నెగిరి తరులబ్రాలు రంగురంగు పక్షులగని
కాంచి నరుడు వలనుబన్ని సంచరింప నేలగూల్చు
కోరు పెంటి పక్షులందు బాసగ నాకలి నేలగూలు
కఠినమైన కసాయి తనపు కర్మ మనిషి కల్పె నెటుల?

బుద్ధిలేని జీవరాశి వృత్తికథ లటుండనిమ్ము
నికసిత పవజ్యోతులున్న విమలజీవు లిటుల యేల?
తినుట కాసుకాదు నోరుల తిసగజేయవలయు నరుడు
అని తిరుగుటకాదు — జ్ఞాన తీరములకు జేరవలయు.

నీతియేమొ యిలను? దైవనీతియేమొ బోధపడదు
తెలియని లిపి భాష్యంవలె తేటబడదు నామనసుకు?
అసలు జ్ఞాన హీనతమతి అరయలేను నిజవిషయము
చూడలేక నంటిస్వామి! జూడు నిజము నిజము కాదా!

ఆటలాడు బొమ్మవలెను !

ఆటలాడు బొమ్మవలెను ఆడలేను స్వామి నేను
మమత నిచ్చి మనసు నిచ్చి మనిషినేల చేసితివిటు;

అఖిలమైన విశ్వమంత అందచందమంద్రు బుధులు
ఆ పలుకుల విశ్వసింప వలపుగాదు నాకుఁగాద
లోకమంత వేదనలతో వికలమయి కృశింపగాంచి
జగతి వేదనలను గాంచి విగతి మొందె నాదు వ్యథలు;

అందమైన పృథివిరూపు సుందరమని పలుకుచుంద్రు
అట్టిమాట చెవినియొగ్గి యరసిచూడ వికృతమగును
మృత్యుభయము నిత్యమిలను సత్యముగను గాంచుచుంటి
సృష్టివికృతమును గాంచి చేష్ట నాదు మఱచిపోతి

విశ్వమంత సత్యమంచు విబుధులు పలుకుచుండ వింటి
వారిపలుకు విశ్వసింప వలనుపడదు సత్యమంచు
సత్యరహిత జగతియందు సారమంత జూచుచుంటి
విలవిలమను జగతిగాంచి విలయమొందె నాదు స్వేచ్ఛ

మాటపలుకులేని తరువు మధురజన్మ నెత్తనైతి
చలనరహిత శిలను వలెను శిలనయి పడి యుండనైతి
బుద్ధివివేకములులేని బొసగఁ బశువుగాకపోతి
నరునిజన్మ మెత్తిజగతి కరుణగనగ వలసివచ్చె

మరలజన్మ మెత్తజేసి మానవునిగ జేయకు నను
శిలను జేయ లేద నన్ను జెట్టుగాను పశువుగనిమ్ము
అరయ దుఃఖములిమ్మనుచును అర్థించలేను స్వామి
శోకదృశ్యములమజగతి జూడజాల పరమపురుష

వరము లడిగి వ్యధనుజేయు

వరములడిగి వ్యథనుజేయ, వాంఛలడిగి క్రుంగదీయ,
విలపకుండ నన్ను ధరను నీలబాదిచేసి గలుపు।

అంబరమున తారవోలె నలయకోర్కె లేదు స్వామి।
చుక్కలందు చంద్రునివలె తొక్క నాకు శక్తి లేదు।
దివ్యకిరణ మండలమున దీప్తనవగ శక్తి లేదు।
నన్నుధరణి జన్మనీక నాదు బావు మాపివేయి।

వరము లిత్తు వేమొ నీవు వరముల మతి నేమగుదును?
మత్తనగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు।
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక।
మొదటికొత్తు భ్రష్టుడనయి మోముబ్రాల జనులునవ్వ।

లోకనాథ! తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద మొందలేదె
నేను సుఖము లందగలనె? నీవరముల శివసంధి?
వరములేల విశ్వభర్త! వచనమిమ్ము కరుణబ్రోవ

కనుట వినుట కాదు స్వామి! గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదురునిలిచి
వరములొద్దు! కోర్కెలొద్దు వరుసలెన్నొ కలువబోకు
నీవెనాకు వరసవావి నీవెనాకు దిక్కుమొక్కు

వాళసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంటి
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులగ స్వీకరింపు

జగతియందు నిలుపనేల?

జగతియందు నిలుపనేల? జగతి రతుని జేయనేల?
జడుడనయితి నేమని నను జాలిదలపనేల స్వామి?

చంద్రకాంతి సుధలనుండి చిందువుగను నను సృజించి
చిగురుటాకు కొనలనుండి తివిరి భూమి ద్రోతువేల?
పుడమి ధూళిలోన గలిసి మగ్గియైన బ్రతుకు జూచి
కలుషమైతి నేమని నను కరుణలేక దూరదగునా?

నవ వసంత శోభలోడ నవ్యకాంతి నింపనేల?
చిగురు లిచ్చి పూవు లిచ్చి సిరివంతె నను జేయనేల?
ముళ్ళ శూల శరముజేసి మనసునంత గాయపరచి
మోడునైతి నేమని నను మోసగింపనేల స్వామి?

నవ వసంత మధురవేళ నవ్య శుభద స్వరము నిచ్చి
'కుహూ కుహూ' యని నీ పదముల కోకిల భజియింపజేసి
మళ్ళీ కంఠ మపహరించి మౌన ముద్రవేసి నన్ను
మూగనైతి నేమనుచు నను మూర్ఖు జేయనేల స్వామి?

ఉదయ సంధ్యకాంతి నిచ్చి యున్నతమగు సిరుల నిచ్చి
విశ్వమంత క్రొత్తకాంతి వెల్లివిరియు నటులజేసి
కాంతిరేఖ లపహరించి కాఱునలుపు రూపుజేసి
చీకటైతి నేమని యిటు చీటిపోటి మాటలేల?

నీ పదముల నాశ్రయించి నిన్ను నమ్ము భక్తజనుడ
నేను బొందు పరిహసితము నీదె యనుచు నే నిలిచెద।
భక్తుల కిల నవల నిచ్చి పరిహసింప స్వామివంచు
లోకమంత చాటి నీకు లోకనింద గలుగజేతు।

పాట పాడి దెలుపుచుంటి

పాట పాడి దెలుపుచుంటి పదము పాడి దెలుపు చుంటి
కథగ దెలుపుచుంటి నాదు కథను తేటతెల్లముగను

'ఇదిగో నేను' 'ఇది కథయని' యింపు గూర్ప విశదముగను
పాట కూర్చి రాగములతో పదము బాడి దెలుపుచుంటి
చిత్తగింపు మనుచు నీకు వృత్తములతో దెలుపుచుంటి
ఇంక నీకు నచ్చునటుల యెటుల దెలియబరుప గలను?

ఉరుము లురుము మేఘమువలె నురిమి యురిమి పలుకుచుంటి
కోకిలవలె కొమ్మమీద కూరుచుండి పాడుచుంటి
చిలుకవలెను పలుకు పలికి చిత్రముగను జెప్పుచుంటి
భ్రమరమువలె తూలి సోలి పదమువోలె బాడుచుంటి

పూవువోలె నా హృదయము పూచినదని దెలుపుచుంటి
తావి పీల్చి చేధరింప తగినవాడ వీవనంటి
తీగవలెను నా హృదయము సాగినదని దెలుపుచుంటి
కొమ్మకువలె నిన్నుజేరి గ్రుచ్చి కౌగిలింతునంటి

నాదు చింతలేమి లేవు నాదు కోర్కెలేమి లేవు
లోకరీతి నీతులన్ని లుప్తమయ్యె మాయమాయె
నిన్ను దలచి మాటలాడ నింగి చుక్కలన్ని దొరలు
మాటలాడ జనులతోడ మాట పెగల దెందుచేత?

కరుణజూపు ఒక్కమాట గాలి మాటలన్ని యేల?
నీవె నాకు సర్వమిలను నిన్నుజేర నొకటి కోర్కె
పాటలోని మాటలోని పదములోని మర్మమిదియె
చిత్తగింపు నాదు మొరలు శీఘ్రముగను దీవెనిమ్మ

చందమామ వెన్నెలవలె!

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు విందు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన నిట వేచియుండ
శశి విశాఖ పూర్ణబింబ చారుజ్యోతి జూపవు గద
విరియ చంద్రు హీనకాంతి విరియు లేఖలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిశ్చయముగను తపనజేసి
ధన్య నృత్య వర్తి యగు ధన్యశేఖి వలెను నుంటి
జల సమృద్ధ శ్వేత నీల జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి సరళ మేఘమేల స్వామి?

నీదు చిత్ర సత్యములను నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లాంఛను సప్తరథుని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు?

కోటి మదనతేజ నీదు గుణముల నిటు స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదురు జూచుచుంటి
మోహన మగు దివ్య మధుర మురళి పాట పాడ వేమి?
వరగ విమల సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి,

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు,
మర్త్యతలచి గమ్యములను మాయ లెన్నొ జేతువేల?
విన్న వీడ నీదు చరణ నిత్య భక్తి వదలజాల
నీదు మనసు కలుగు వఱకు విన్నె మదిని దలచుచుందు

క్షణమైన జగతి నిలువదేల?

క్షణము జగతి నిలువదేల, సకలమేల భ్రమణమొందు?
రాత్రిపవలు దినములేల, రయములలుకు లోకనాథ।

విశ్వమందు నణువణువును వికృతముగ మార్పునొందు
పుట్టుచుండు నిలువక్షణము గిట్టు మరల పుట్టుచుండు।
కాలచక్రమేల యిటుల తిర్గుచున్న గుణ్ణమువలె
అడుగువేసి పరుపులెత్తు అదుపునాజ్ఞ లేవరివో కద।

జగతివస్తుజాలమంత జరుగు క్షణము రంగు మార్పు
గడ్డకట్టి నిలుచుక్షణము కాలువ వలెపరుగులెత్తు।
ప్రతిమవోలె రూపుదాల్చు ప్రేతముపలె దశనుమార్చు
సృష్టియెవని చిత్రరచనొ, చిత్రమైన కల్పనగద।

నవవసంత ఋతువునిచ్చి నవ మధువుల చిందుటేల?
శిశిర ఋతువునిచ్చి మరల శిథిలపడుచు పెందులకిటు?
క్రొత్తజేసి సృష్టినంత కులుకునెవరి చతుర కర్మ।
అతులన్ని గాలజేసి యలరునెవరి చతురవిద్య?

ప్రతిదినమును నూత్నసృష్టి। ప్రతిదినమును నూత్నకళలు
ప్రతిక్షణమును వింతయగతులు। ప్రతిక్షణమును క్షీణదశలు।
తెరలు విడును। తెరలులోలగు। తీర్పునటుల జరిగిపోవు।
రంగమంచి విశ్వమంత। రమ్య నాట్యశాల యేమొ।

అల్పబుద్ధి నె దిస్వామి। అర్థమవదు జగతిమాయ।
వెలుగులందు చీకటుండు। వెలుగులుండు చీకటందు।
మంచిచెడులు కలిసిమెలిసి యుంచితముగ నాట్యమాడు।
శివపార్వతి వేషనటన। చిత్రమింక కథ ముగింపు।

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నా వినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియునింతె, అదియునంతె, యీనష్టలేకిది యింతయగునా,

చింతలన్నియొదిలి నీదు చింతలందు మునిగిపోతి,
పగలువెనుక రాత్రి జరుగు వరగ రాత్రివెనుక పగలు,
ఇటుల గడచిపోవుచుండె నెన్నో వర్షములు గడచెను
చింతమాన నెందువేళ, వంతమాన్ప నెందువేళ?

పగలు రాత్రి యొక్కరీతిఁ జరగుచుంటనేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ వరగమిగులు సమయమెపుడు?
నీదుకీర్తిఁ బ్రోద్బ్రగుంటు నీదుకీర్తిఁ దెల్పువారు

లాస్కరుదెపు దురయమౌందు? పద్మమెపుడు వికసమొందు?
చందమామ నిండువెరలు జగతినిండు టెనమయమౌ?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్తరువ తమాషు
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గోరి నాలయితిని

క్రుక్కిపోయె దేహమంత పూర్తమాయె నాదుమనసు
నిన్నుకొందు వేదనలతో నిన్నివేళల దెప్పుకొంటి
ఏలనింక రావురావు? ఇంకనేల ముందువెనుక,
నాతనమున నీకనేమి చలుపుగంటి దెలుపరాద?

మనసు మాదువాదనంచు మతిని భ్రమలు గలవాయెమొ
వానమూర్తి నరతునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు చేయుదాను నీవిటు మరి దలపదగున,
ఇంత దూర మొచ్చితిగద యింక నిన్ను చేరెదనుమ.

కఠిన మనసు వాడవంచు !

కఠినమనసు వాడవంచు కఠినములను బలికితెనో ।
కఠినుడవని నిందసేయ కఠినుడ నిటులైతి స్వామి ।

పూవుకన్న మెత్తనైన పూర్ణ పురుష నిను దలంచి
కఠిన శిలగ నిలిపి నిన్నుఁ గరగి పూజసేయ దగునె ?
ఔను। నీవదెటుల వచ్చి యరసి మదిని పులకరింతు?
స్ఫటికఁదెచ్చి పూజసేయ పాలరాతి నైతినేమొ ।

వెన్నకన్న తెల్లనైన మిన్ననైన నిన్నుఁ దలచి
నల్లమట్టి ముద్దబెట్టి నవసంగముల నీయదగునె ?
ఇంత వలపు జేసిన మదిచింత లెటులఁ బాపగలవు?
నల్లమట్టి ముద్దవలెను నాదు మనసు మారెనేమొ

ఉభయసంధ్య కాంతులలరి ప్రభలుచిందు నిన్ను దలచి
పత్రముపయి నీదురూపు చిత్రముగను వ్రాయదగునె?
ఎంత తప్పు। ఔను స్వామి యెటుల బరిహరించెదవిక ?
మాసిపోవు రంగులవలె మదినిరంగు మారెనేమొ

కోటి కోటి నామములతొ బిలుతు నిన్ను మదిదలంచి
ఒక్క నామమును జపించి యొంటి ప్రతిమ నిలుపదగునె?
ఇంతజరుగ నీవువచ్చి యెటుల వరము లొసగెదవిక ?
ఒంటి నామమును దలంప నొంటివాడనైతినేమొ

కఠిన మనసు నీవుకావు కనికరించు స్వామి నన్ను
కఠినమనసు నాదె స్వామి కానిపనులు చేసితినో
భవబంధము లన్ని త్రుంపి భవజలధిని దాటజేయి
వికృతమగు నా మనసుని విమలదివ్య తేజమొసగు

కాగలదేదో కాకపోదు !

కాగలదేదో కాకపోదు రాగలదేదో రాకపోదు
ఇంత చింత మేలస్వామి యిలను వేల్పు వీవెకాదె?

అన్న దుఃఖమని తలచుచు జడభరితుని చూపుగాల్చ
నే గలనని యనుచు నాతో నిలిచితీర మాదెదవిక
దాష్టకొల్పి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిత్రిప్పి మోముత్రిప్పి చరచర యెటో వెడలెదు గద

లోకకర్మ జలధియందు వికలితనయి నే తపింప
'తరణి యిదిగో' 'దరులు యివిగో' 'దరిని జేర్తు' నని బలికెదు
నిజమిదికద యనితలంచి నీ కొఱకయి కరము చాప
'ఇటు లెరమ్మ' 'రమ్మ'టంచు నిష్ఠ జారిపోయెదవెటో

'స్థిరము మాయ' యనుచు నేను పూర్ణచింత నందియుంటి
'భయములేదు 'లే' దటంచు భద్రముగను బలికెదవిటు
'సరికద' యనితలచి నీదు సారస పదముల ధరింప
పాదకలితు యెందుఁజూచ్చెదిని పదము లెపుడో మాయమగును

దారితప్పి బాటమఱచి దైన్యమునను నే కృశింప
పథికునిగను కలిసి నన్ను 'పథముజేర్తు'నని బలికెదు
కొంత దూరమొచ్చి నాతో 'వంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మరల వెనుకటి దారులకె వత్తు

మాలనిటిగో విచ్చుచుంటి మదిని ప్రేమ వెల్లువవగ
స్వీకరింపు లేదయుంక చింపి మునిచి-ధూళిగలుపు
అంతెకాని యంతులేని యలసటలను జేయబోకు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్మ

ఏదో తెలియని రూపముతో!

ఏదో తెలియని రూపముతో ఈ మదిలో మెఱసెదవేలా?
ఏవో తెలియని పలుకులతో ఈ హృదిలో పలికెదవేలా?

ఒక భావమునూ హృదిలో నిలిపి - యూయలనూగెదవేలా?
క్షణమా భావము నిలుకడగయి - చంచలమొందు నదేలా?
శ్రుతియొక్కటిదో మనసునమీటి - గీతిని బాడెదవేలా?
శ్రుతి రాగములూ త్రుటిలో లయమై - శోకమునింపెదవేలా?

ఒక రూపమునూ మదిలో నిలిపి - యోరిమి పొందుదునేలా?
రూపమరూపమై మఱునిముసములో - రోదన నింపుదునేలా?
ఒక శబ్దములో నీవున్నావని - యొనరగ బలుకుదు నేలా?
క్షణమా శబ్దము నర్థరహితమై - సారహీనమగుటేలా?

ఒక చిత్రములో నీవున్నావని యొప్పుగ నమ్ముదునేలా?
చిత్రము మాసిన విధమున నాలో చిత్తవికల మదియేలా
ఒక మంత్రములో నీవున్నావని తూలలాడుదు నదేలా?
మఱు నిముసములో మంత్రము తంత్రమై మది రోదింతునదేలా?

ఒక శిల్పములో నీవున్నావని యోహలో యందున దేలా?
త్రుటిలో కల్పన గాలిమేడవలె కూలిపోవుటది యేలా?
ఒక నామములో నీవున్నావని యొప్పుగ బల్కుదు నేలా?
చిత్త స్థిరత్వము నస్థిరభావమై చెదిరిపోవుటది యేలా?

చంచలుడను నే నస్థిరభావుడ చపల చిత్తుడను స్వామీ
ముక్తి నివ్వమని మోక్షమివ్వమని ప్రొక్కుటలేదో స్వామీ
నిర్మలమగు నీ వెలుగుల కెదురుగ పలిచెదు భాగ్యము నిమ్మా
చందలమౌ నా జడిమను మాన్పి యచంచల జ్ఞానము నిమ్మా

అరచి యరచి పలుకలేను!

అరచి యరచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

అటుపోటు అలలవోలె ఆత్మవిభుడ, యని పిలిచితి
నా మాటలు వినగరావా, వినియుగూడ మరచెదవా,
అందుకేను మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారిపోలను కదలనటుల,

పెనుతుఫాను గాలివలెను ఫెళఫెళమని పిలిచితిగద,
దరికిరావా నాయపుడు దయగలుగదు వినియుగూడ
మూగివోలె బలుకలేక మూగసైగ జేసెదనిక
ఉదయపవన వీచికలో ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతిలేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకొఱకయి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ పిలిచెదనిక
మౌని లోకరీతి నొదలి మౌనముద్ర దాల్చినటుల,

నరసభక్తి భావములను వినవేమిర స్వామి, నాకె
ఎడయు నాకు సుదినమెందు నేకమగుదు విష్ణుదేవ
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదియెముక్తి వేమదియెను, అలుకలేవ మొఱలిడగనా,

నీవు నేను నొకటిగాద!

నీవు నేను నొకటిగాద నీది నాది యొకటిగాద,
ఎందు కిటుల వేఱుబాటు, ఏలయిటుల బొందుబాటు ।

కలిసిమెలిసి యుంటిమిగద కరిగిన గత దినములందు
ఎందుకిటుల వేఱుబఱచి కందునటుల జేసితివిటు,
నాదుసొత్తు నీదికాద, నీదుసొత్తు నాది కాద,
ఏదొయిచ్చి వెతల నడిపి యిటు దఱుముట నీకుదగున,

కోటి కోటి కిరణములలొ గూడి యొక్కటిగను నుంటి
నీ యనంత దివ్యప్రభల నిత్యముగను నణగియుంటి
విరిచి నన్ను నొక్కక్షణము వేఱుదారి బట్టలేదె
ఎందుకిటుల విసరివైచి యీసడింతువేల స్వామి ।

నీతొ నేను కలిసియుండ నిత్యముగను కోరుచుందు
ఎదియొసంగ నది గ్రహింతు నెటనునుంప నచటయుందు
అమ్ముకొనుము నెవరికైన నచటనేను దాస్యవృత్తి
నీదు యాజ్ఞ శిరముదాల్తు నీకయి యిదె సర్వమిత్తు

వేఱుబాటు చేసితివు విలువయేమి హెచ్చెస్వామి,
ఇంతెనీదు కర్మమనుచు నిల్లువెడల నంపితివిటు
ఇట్టి భాగమేలస్వామి, ఇట్టి స్వామ్యమేల నాకు,
నీవ గొనుము సర్వములను నీదు పంచబడి బ్రదికెద

వేరు పరుపబోకు నన్ను వేయిపనులు జెప్పు చేతు
దరిని దాపుచేరి నీదు దాసునివలె సేవజేతు
ఇంత తప్పు దెంచ పేమి, యెందుకింత కఠినశిక్ష,
తప్పునొప్పు నడుగనింక దయదలపగ వేగరమ్ము

శూన్యమైన నా హృదయము

శూన్యమైన నా హృదయము సుడులు రేపి తలపువేల,
పాడుబడిన కొంపలోని యలల నేల కదిపెద విటు,

అంకురాలు శిశిరమువలె నాకలిమి నేత్యజించి
మోడువలెను నా నిలిచిన మోరశూన్య జీవితమున
మరల చిగురుటాకు తోడ మమతల మురిపాలు జేసి
నవ వసంత రాగములను నా మది పులకించువేల,

చీకటివలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటియయి చింతజేయు నాదుమదికి
మరల చంద్రరేఖ జూపి మనసు తలపు మూర్తివేల,
వెన్నెలలతో నా మనసును వెన్నెలేల చిలికెద విటు,

స్నేహధార యింకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినడుగు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
స్నేహధార అందజేసి స్నిగ్ధకాంతి పులక లిచ్చి
రాగములను మోదములను రంజనముల దెల్పువేల,

అంతులేని మార్గమందు నాకలేని పథికుడనయ్యు
నీదు నామమును స్మరించి నిర్మలముగ బోవుచుండ
తిరములను గతుగజేసి దీపములను సృజనజేసి
తీయని సుఖములను నిచ్చి దీప్తినేల నిచ్చెదివు,

నీదు జ్యోతి గలిసిపోవ నిధులు నాకు లేవ, స్వామి
బంధనముల విడగజేయు బాధ గలుగునేమొ నీకు,
హర్ష మోదములను చిలికి యాశలెల్ల జూపెద విటు,
విన్నపాల దారిజూపు నీకయి శ్రమమెంది తిటుల,

నాదు బాట నడువవేల ?

నాదుబాట నడువవేల, నాదు పలుకు నమ్మవేల,
నీదుబాట విడువవు గద నీదు నమ్మకములు నీవి

పూవులేల, మాలలేల, పూజలేల తిలకంటివి
నాదు మాట విశ్వసించి నాదు యాజ్ఞ నడుపవు గద
చపలుడవని నన్ను బిలిచి చయ్యన తప్పుగొలువ బోతి
పుణ్య పురుష జూచినావ, పురుషార్థము లెటుల గలవు,

భజనలేల, పాటలేల, పరవశమున ధ్యానమేల,
రాగమేల, తాళమేల, తిరిగెమీటు లేలనంటి,
నన్ను దూరముంచు మమత నటన లెన్నొ సలిపితివిగ
ఫలితమేమి తేపిన పని, ఫల రసముల నెటుల గలవు,

లోక విషయ వాంఛలన్ని వికటముగను ద్రోయనేల,
సుఖము గలదు జగతి దాని సరసనంటి నడుపమంటి
విషయ వాంఛ పరుషమంచు వికృతముల నాదితెన్నొ
నీదు పంతములు గెలిచెను నిధుల నెన్ని ద్రోంచితివట

నీవు నిన్ను జూచుకొనుము నీ శరీర మెటుల గలదొ
నీదు కంటి బాష్పధార నిండెకొలతు లటుల జూడు
నీదు కంటి కొలుకులతొ నీలిమబ్బు లెటులనయ్యె,
నే దెలిపిన బాట నడువు నీదు బ్రదుకు పూలబాట

"తేనెలొద్దు పూవులొద్దు తీయని విధులేవి లొద్దు
మాయలేది వలెను నన్ను మాయ జేయబోకు – నీదు
ప్రవళ్ళి ఫలము అందుచుంటి పరమశాంతి నందుచుంటి
నాదుబాట నడచిపోదు నను విడువకు నను విడువకు"

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిచేసె

మలుపు నడచు బాటయందు మర్మముగను భయపడితి
అడుగడుగున దుఃఖమీయ అరుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సున్నితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబెట్టు

నడుపుచేయు యాత్రయందు నడిచినడిచి వెనుకబడితి
అంతులేని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకెటో మాయమగును

తీవ నడచు మార్గమందు చీకటిపడువంతు జ్యోతి
వెలుగుకిరణ మందుకొనగ వినుగులేక పయనమైతి
శాంత పర్ణ కుటి యది యదె దల్లగ మదిగోచరించు
నడచుచున్న కొలది జరిగి నను దూరము చేయుచుండు.

నీటిలోని చేపవలెను నిలువలేక నెట యీదులాడి
చేతులెవి చెగాని దరికి చేరలేక విఫలునైతి
అవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేరుచున్న కొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాత్ర లెందుకింక? యీ ప్రయాణ లెందుకిటుల?
నడుచు బొందు నాకలవిల నడుచు భ్రమలు పొందు కిటుల?
నడుమ విచ్చిపోవిచేసి నటుడు నవ్వులేల యాడె?
ఈ లీలల యంతుమాపి విలయమొసగి కరుణగావు.

శిల వలె నిల కదలవేమి?

శిలవలె నిల కదల వేమి? చిత్రమువలె పలుక వేమి?
మాటలేక కదలక నిటు మౌనముద్ర లేల స్వామి?

భూముల నిను నడుగనైతి పురములఁ బది గోరలేదు
పుడమిని గల సౌఖ్యరాశి పుణ్య ఫలము లడుగలేదు
ఒక్కచేయి జాచితినిదె ఒక్క వరము గోరితినిదె
నీదు చరణముల గలిగిన-పాదపీఠి జేయమంటి

చందమామ నిమ్మనుచును చందతార లిమ్మనుచును
నింగి నీలియందు తొణుకు నీలికాంతు లడుగలేదు
ఒక్క పలుకు పలికితినిదె ఒక్కదాన మడిగితినిదె
పూలమాల యందు నీదు పూవుగ నను నుంచమంటి

చక్రము నిను నడుగ లేదు శార్ఙ్గము నిను నడుగలేదు
భక్తుల హృది ధైర్యమిచ్చు పాంచజన్య మడుగలేదు
ఒక్క నామమును జపించి యొక్క చదువు చదివితినిదె
జయలుపెట్టు భక్తజనుల జయఘంటగ జేయమంటి

స్వర్గసుఖము లడుగలేదు స్వర్గఫలము వేడలేదు
యోగివరుల మౌనివరుల యోగవిద్య లడుగలేదు
ఒక్క పూవు విసిరితినిదె ఒక్కమాల వేసితినిదె
అభయ హస్తముద్ర యెదుట నిర్భయునిగ జేయమంటి

కామమేమిలేదు స్వామి కరుణత్రోవ వేడుచుంటి
సుఖము లడుగనేల? మరల దుఃఖమునకు బోవనేల?
సుఖము వలదు దుఃఖ మొలదు సుందరమగు నిన్నుదలచి
శరణమంటి చిత్తమందు దయ్యన ననుఁ జేర్చుకొనుము

జ్యోతి నేల విడిచితివిటుం ?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి వటు,
సుంత వెలుఁగలేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ నవ్యతేజ మొలికితివిగ
ఇష్టుడ గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యనుభవములు
ఇంతనైన విశ్వవిభుని వంకలేక భజనసేయ,

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లె ప్రజలు పాడు మోటు పదమువోలె నేడుగలవు,
నాటి నిత్యసుఖముతోడ నేటి స్వల్పసుఖము గనుము
కంటినీరు గార్తువేల, కమలనాథు నాశ్రయింపు,

నాడు ఋషులు ప్రభుని దలచు నవకవనము కొరకు గలవు
అరయ నేడు పామరజన యుక్తులము వలెనుగలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లివి తెలిసెవుగద,
అహము నిన్ను వింతజేసె నహంకారమును హరిభజింపు

సుఖములవలన నాశచేత శుభునిపదము లొదిలితివిటు
సుఖము దొరుకదాయె నీకు దుఃఖములలొ తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య సుడులనుండి దరికిరాక
వలనుబడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విరిచి నమ్రతలను నాత్మశోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడిచిపొమ్ము,
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు,
సర్వలయుడు దనగొని విను సర్వమందుఁ గలిపివేయు,

వెంటవత్తు నీ వెనుకనె!

వెంటవత్తు నీవెనుకనె వేయికల్పములు జరుగగ।
జంట విడువ నెపుడు నీదు వెంటనంటి యుండెదవిక।

నీడవలెను ఛాయవలెను నీవెనుకనె నీదుముందు
నిన్ను క్షణము విడువననుచు నిశ్చయముగ బలుకుచుంటి।
ఇట్టి స్నేహబంధనములు నింతవనుచు నీకు తెలియు
కొంగువలెను నంటియుండి చెంగువలెను ప్రేలుచుందు।

తల్లివెంట పాలు త్రావు తరలివచ్చు పాపవలెను
నవ్వినవ్వి యేడ్చియేడ్చి నవ్వుతోత్స్వప్న జారగొందు।
చంకనెక్కి కౌగలించి చక్కనైన మోముజూతు।
పదములబడి యడ్డునిలిచి కదలనీను నడుచునపుడు।

గ్రుడ్డుపేలు వదిన పక్షి కూనవలెను నడచివత్తు
తల్లిపైన నీడ తెక్కి మెల్లిగయొదిగుండె దెపుడు।
గింజ గింజ కఱదినోటి కివ్వ నందు కొందువేగ
నీవెనుకనె నేనతిగెద। నీయడుగుల బడి నడచెద।

నీడనుగద నీదురూపు। నీడవుగద నాతనువుకు।
నన్ను వేఱుబఱచు తలపులెన్నడైన చేయబోకు।
నిన్ను మదిని మఱచిపోను। నిజముసామి ప్రతిన యిదిగొ।
నీవులేక నేనులేను। నీవికాన లేనునేను।

ఎన్ని యెన్ని జన్మలెత్తి యేను తుదకు నరుడనైతి
సందుగొందు దారులెన్ని। సందియముల త్రోవలెన్ని।
మనసుమాట నిలకడగను మర్మముగను దెలిపితినిటు
'కావు' లేక 'దూరు' విన్న కలకాలము నంటియుందు।

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. కీ. శే. పగిడిమఱ్ఱి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీథిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగాని కారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. శ్రీల పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్ర ప్రేమతో వారు పెంచి పెద్దచేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గావించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని. వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయములు మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

రచ్చకెక్కి నలుగురబడి

రచ్చకెక్కి నలుగురబడి రద్ది సేనె బడుచునుంటి।
గుట్టమీద కొలువుదీరి గుండ్రాయిగ నుంటివయ్య।

నన్ను బ్రోవ వత్తువనుచు నన్ను గరుణ గాతువనుచు
లోకమునకు దాటి నేను శోకములలొ దిరుగుచుంటి
లోకమంత నన్ను జూచి లోకువనుచు బరిహసించు
నీవు రావు। కరుణ రాదు। నీదు నిష్కృత్తినటుల।

నీదు నామ చింతనలతొ నిఖిలమంత మఱచిపోతి
అన్నపానరుచుల నన్ని అసలు మఱచిపోతినిగద
బంధుమిత్రులంత జేరి పరగ పిచ్చిదత్తె యనిరి
పట్టిచూడవేమి స్వామి। పరగమనను చింతవంత।

వల్లరాయి శిలవటంచు నలుగురు నిను వారిపోయ
భక్తజనుల బ్రోయ బ్రతుక వచ్చు యెదురు వలికితిగద
నినుగురించి పాడులాడ నిలువవేమి। నాదు వెనుక
నిన్ను నిందసేయువారి నీవు రక్షసేయదగున।

"ఇన్ని యేండ్లనుండి నీవు ఇంతభక్తి నలిపితి విటు
ఒక్కసారి జూచినావె యొకరనీదు స్వామి" యనుచు
ఎటులచెప్పగలను స్వామి। ఏమనుదును నోటితోడ
ఒక్కసారి కనబడు ప్రభు। ఓపరిల్లి మ్రొక్కెదరిక।

నలుగురనిటు వేలసైతి। నలుగురనిటు హేళనైతి।
ఇటుల నినుగురించి యిన్ని యిక్కట్లను దెచ్చుకొంటి
కాదు, కాదు, నిట్టిదంత కఠినమగు పరీక్షయేమొ।
శ్రీ చరణములిటు నిలుపుము। చిత్తపూర్ణమును దేరు।

విజయ

కలకాలము నుండి ఋషులు

కలకాలమునుండి ఋషులు కనగలేని నీదురూపు।
అల్పబుద్ధినైన నేను నలిసి యెటుల జూతు స్వామి।

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట। యణువులు పరమాణువులట।
పరమమైన యణువునందు వదవిదీర్చియుందు వంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను।

సకలమునంటు గిరులపైని నదులపుణ్య సలిలమందు
నల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియల్లు కదలలేను కొండకోన లెటుల బోదు।

కాలిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మతి కోరి దీప్తి నిత్తువంట
దీపమునికి జూడజాల। దివ్యమహసు లెటులజూతు।

శక్తి నిలిపి సత్యమందు రక్తిరెందు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపసులందు జ్ఞానులందు తత్త్వమందు నుండువంట
యజ్ఞయాగ తపసు లెచట। అయ్యొ। అయ్యొ। యెచటనేను।

అల్పులందు నల్పరప్రభు। ఖలులయందు ఖలుడనేను।
మనసునిల్పి విన్నజేయ మర్మమెఱుగు యుక్తిలేదు।
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము తొలగజేయి।

వందన మిదె పంతులయ్యా!

వందనమిదె పంతులయ్యా। వారధి నిల దాట జేయి।
ఓనమాలు నేర్పుస్వామి। ఒకటి రెండు మూడు నేర్పు।

సత్యమేదొ తెలియజేసి సత్యమైన జ్యోతిజూపి
సత్యదేవు సాక్షిజేరు సత్యపథము దిక్కు జూపు
బెత్తముదిగొ పంతులయ్య బెదరజేసి యదరజేసి
మంచిచదువు జెప్పి నన్ను మంచి మనిషి జేయుస్వామి

పావనమగు యీ ధరిత్రి ప్రాణికోటి కంతటికిని
అలరి పీడ జేయకుండ నాజ్ఞలన్ని నేర్పునాకు
పరపవితల దల్లులవలె పరగనేను దలచునటుల
శుద్ధభావ సదయహృదయ సూక్ష్మములను బోధజేయి

పరధనముల పరసొత్తుల పాలునొందువాడగాక
ఉన్నదానితోడ తృప్తినొందునటుల పారమియ్య
గుంటికులను దీయజేసి గురుబోధను జేయి నాకు
ఆశలనెడి కలుపుమొక్క లన్ని హృదిని దొలగజేయి

ప్రేమకరుణ భావములతొ పెన్నిధియగు హృదయమిచ్చి
పరుల సుఖముకొఱకు నేను సర్వములను నొద్దునటుల
దండకొయ్యవేసి నాకు భాగవతము బోధజేయి
భారతమున కృష్ణునివలె భవ్యగీత బోధజేయి

అహము నేత్యజించునటుల యఱచి తిట్టి కొట్టి దెలుపు
వినయబోధజేయి నాకు విశ్వమంత నేలయింప
తాడుపేనులంటగట్టి కలచి తత్త్వబోధజేయి
మానవత్వ మర్మమంత మనసుబట్టి తీర్థమవగ

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
చెంగి హర్ష శోకములతొ జలధినీదు టెన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్నుజేరి తనువు పరిమళింతు వేల,
క్షణము నిలిచి తనువుతరలి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుందు.

నింగివీధి మేఘమువలె నిలిచి తిరుగు నా ప్రియుడున
హృదయవీధి మెరుపు మెరిసి సదయహృదయ దరహాసవిక
కనులు తెరచి జూచుసరికి తనువు మరుగయి దాగెదవెట
కంటినీటి శోకములను కరిగి భూమి తడుపుచుందు

పుడమిరూపుదాల్చి నేను పులకరించి జూచుసరికి
నీలమేఘ శ్యామువవయి నింగి నాట్యమాడెదుగద
దాపుజేరి సేదదీర్చి దయనుజూప వెందుకేల,
మాలవంటి వలపుతోని సుగంధప్రణయ మొందుటేల,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు బోవు నాదు
నీలరూపు దాల్చినన్ను నీవెందుకేల స్వామి,
దారిగాచి యెదురునిలిచి దయనుజూప వేరకుంటివి,
ఎందుకిట్టి యెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగువుకేల నీకు నాకు
నీవు నేను నేను వేరు అనుకొనుటయె నాదు తప్పు
అర్థమయ్యె మనకు నిన్ను నాకు నాయె జూడదగున,
మరియొకటి మనకు నిన్ను కంటితోడ జూడదగున,
నేలతల్లి ప్రణమిల్లుచుంటి, స్వీకరింపు కరముజాచి,

ఎన్నిమార్లు రమ్మనెదవు?

ఎన్నిమార్లు రమ్మనెదవో? ఎన్నిమార్లు పొమ్మనెదవు?
యాచకుడని నను దలంచి యాతనలను బెట్టవలదు

నిదుర లేచి లేవగానె నీదు స్మరణ జేయుచుంటి
నీదు చిత్ర పటము చేత నిన్ను ముందు జూచుచుంటి
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేయిచాచి యడుగుచుంటి
ఏది! నీదు కరుణ దాన మిచ్చి నన్ను గావరాద

మాల ద్రిప్పి జపము జేసి మదిని నిన్ను భక్తి దలచి
అర్చనముల పూజ జేసి యలరి కీర్తనల బలికితి
ఆత్మ ప్రదక్షిణము సలిపి యహరహము నడుగుచుంటి
ఏది! నీదు కరుణ రాదు! ఇంత గుండె రాల్పవుగద

సాయసంధ్య వేళలందు సరిగ నిలుతు కోవెలందు
మంగళమగు నీదు చరణ మధుర గానములను విందు
మంత్ర పుష్పహారతులను మరి మరి తిలకించుచుందు
ఇంత పూజలందిగూడ ఏది? నన్ను బ్రోవవుగద

నిదురబోవు సమయమందు నిన్నె మదిని దలచుచుంటి
నిదుర లేయి నపుడు గూడ నిన్నె తలపరించి పిలుతు
ఇంక నెప్పుడు నెట్టు లడిగి సంకటమును బాపమనను?
ఇంతలోని ప్రభుడవందు నిపుడెగాద నాకు దెలిసె

ఇన్నిసార్లు అడుగవలెన? యిన్నిమార్లు వేడవలెన?
నీవు దానమివ్వలేవు నీకు త్యాగ శక్తి లేదు
ఇంక నన్ను దానమడుగు నిచ్చెదనిక ఉన్నదంత
అందుకొనుము చేయిచాచి యాత్మయిదిగో స్వీకరింపు!

ఒక్క శపథ మూనితి విదె

ఒక్క శపథ మూనితి విదె ఒక్క వ్రతము పట్టితినిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె హోరులెత్తి ఆహరహమును విసుదలచుచు
శీతకాల మేఘమువలె శీఘ్రముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుమలు నీ కొఱకయి యీ సొగయుట

ఆపరకను ఈ పరకను అరనిముసము శాంతిలేక
విదినిరామములను ఎఱచి విసువులేక చింతనలతా
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు। నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువునంత ప్రోవుచేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చుకేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహమును దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీనుడనయి సేయుచుందు

సజ్జనులతో స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురబోవు నంతవఱకు నీ గుఱించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయ నాకు శాంతి గలుగజేయు।

జగతిలీల నీవె కాద?

జగతిలీల నీవెగాద, జగతివెలుగు నీవెగాద,
జగములోని చేతనజడ జాగృతంత నీవెగాద,

క్షణమునందు సుఖముగూడి సరసరీతి నవ్వుచుందు
నిముసమందె వేదనలతొ నిండుమదిని రుదనజేతు
హాస్యరుగన గీతిబాడి యభినయింతు కొందులకటు,
సుఖము దుఃఖమసలు లేవొ, సూనృతములు కావొయేమొ,

అంతలోనె యాసలన్ని వంతబాడి నటులనుందు
అంతలోనె విఫలుడనయి యార్ద్రవముగ ఘోషజేతు
ఆశవిషాదముల గీతి నాలపించు కొందుల కిటు,
ఆశవిషాదములు నిజమ, అభినయముల మనసున కివి,

బంధుమిత్ర జనులతోడ బరవసింతు నొక్కక్షణము
పరవశించి క్షణములోనె పరివేదన రూపుమారు
పారవశ్య వేదనలిటు పరిహాసితమొ, నిజములొ మతి,
నాదుమదిని నలుముకున్న నలుపుతెలుపు ఫలితమేమొ,

చిత్రముగను జగమంతయు చిత్తమునకు దోచుచుండు
నిజమదేదొ, కలయదేదొ, నిలకడగను బోధపడదు
శాంతినిచ్చు పథ మదేదొ సరిగదారి తెలియలేక
నాటకమున నటునివోలె నలుదెసలను దిరుగుచుంటి

పుట్టుగ్రుడ్డి నేను స్వామి పుడమిరూపు తెలియలేను
శోక సుఖదజలధియందు గ్రుంకుడు కలుపలేనుస్వామి
జగతి మాయజాలమందు విగతకల్మషతను గాను
వెలుగుజూపి యూత మిచ్చి వేగ నన్ను గలుపుకొనుము

బ్రతుకుమీది భ్రమల్లరోసి

బ్రతుకుమీది భ్రమలు రోసి ప్రణతులిడితి మొకరించి
నాదు మోహ మాపలేక నవ్వుచుంటి సరసతమని
అంతలోని నీవు గూడ జతగ నాతొ కులుక రాద?

తాని నగిముఖించి గాలి తనరి వనము గంధమాయె
మత్తు చెందె సుమములూరె మధువన శుక పికముల కిల
నా మనమున సుఖాలు రేగె నవ్వులవాన జడులు విరిసె
తీయగ నిటు సరసజేరి తీపి పలుకు పలుక రాద

ఎంత మధుర దృశ్య చిత్ర మెంత హాయి ప్రకృతి వింత
తరువుల [illegible] ప్రాలి లతలు తమ ప్రేమను దెలియజేయుచుండె?
తరువు లటులె అరలను హృది తన్మయుమై హత్తుకొనియె
వలచి నన్ను నీవుగూడ వలపులన్ని దీర్చరాద?

చందమామ వెన్నెలలతొ సర్వమెటుల పరిణమించె?
రతిరభసుపతె [illegible] రసములూర నదులు పారె
విరహగీతి నాదు హృదిని వికసమొందు పుష్పమువలె
అదిగొ పాడుచుంటి స్వామి అనివారము మొలకలేసి

మధువనమున మూర్ఛనంది మత్తుజెంది నీ కొరకయి
ఒంటరిగను నుంటినయ్య యొకరు లేరు జతగ నాకు
నీవు రాక యెదురు చూచి నిశ్చలముగ విహ్వలముగ
విరహగీతి పాడుచుందు వినువారల మనసు కరుగ

విజయ

తీపి మాటలేల స్వామి?

తీపి మాటలేల స్వామి తీయనైన హృదయమేల,
వాంఛ దీర్చునంత తీపి వాక్యములను బలుక నేల,

నవ్వుచుండు పెదవు నీవు నవ్వుమోము వెలుగు క్రింద
క్రీగంటను జూచి నన్ను క్రీడను నుసి గొలిపెదవు
పరవశించి పులకరించి పరుగున నిటు తరలి రాగ
చక్కబోతె దూరముగను చూపు కంద వెందుచేత,

అల విరిసిన సుమము నిచ్చి యతి వినయపు వలపు దెలుప
అలరు హస్తము నందు జూపి యటులె జరుగునని పలికెదు
ఏది నీదు మాట నిజము? యెటుల నమ్మి యూరకుందు?
మాట నిలుపుకోవని నీదు నెంచి తనకు దేల చెపుమ?

మురళి మ్రోగి నాదు హృదిని మూర్ఛలేల దేపెదవిటు?
రాగ గీతి పాడి నాదు మతిని యేల దెంచెద విటు
రాసిలోగ్గి నన్ను నేడ దెర్పి నను నీదు హృదికి
ఎడబాయని దోరనంటి యార్తనమున ఘోషవోలె

తీపిమాట లింక వినను తీయనైన మురళి వినను
ముగ్ధమనవ మోహనముగ నుల్ల మిపుడు జూడ వింత
నాదు ప్రేమ దెలియు నటుల పటన సేయ శ్రేయమిదలె
మాటలేల చేయి యిక మాటలు సరి నీకు నాకు

అయిన నొక్క మాట స్వామి అర్థ మింక వినవె చేర
నోట బలుక బోను గాని చేతలు తెలుప మరి నెపుడు
పలుక నమునె నే బలికిన పలుకు నిజములని తలవకు
పలుక లేనివాడు నీతో పలుకె యాగెనని తెలియుము

కంటినీటి నౌకనెక్కి కూర్చుంటి

కంటినీటి నౌకనెక్కి కూర్చుంటి, కడలి పొంగుచు కానరాదు
నీ కిటుగటి యెటుల ననుచు నిలిచి యడుగువారు లేరు।

ఎక్కి ఎక్కి యేడ్చుచుంటి, యేండ్లు పూండ్లు గడచుచుండె
చిగురుటాకు వేయుచుండె, చెట్లయాకు రాలుచుండె,
నా హృదయము పల్లవించి నవసుమములు పూయునెపుడో,
కోరి మెప్పుదంతమగునో, సుఖమునెప్పుడు చవిచూతు?

నెలలుగడచు చూండె చంద్రకళలు హెచ్చి తగ్గుచుండె
చంద్రవంక పూర్ణమగును, పూర్ణబింబ మరిగిపోవు
నా హృదయము పూర్ణమగున? నాయెడాపి నీవురావ?
ఇటుల తెల్లవారునేమొ? యెదురుచూచి నాదు బ్రతుకు

తార లంబరమున పొడిచి తళుకు మినుకు మనుచునుండు
ఒక్కటొకటి మింటకెక్కు ఒక్క టొకటి యస్తమించు
విరహమూని ప్రొద్దుచంత నీకొఱకయి యెదురుచూతు
తెల్లవారుచుండె రోజు చల్లగ నౌకనటు బోవు

చూపుతగ్గె గళముతగ్గె, ప్రసుక్కె నుగడ, దేహమంత
మోము కాంతి క్షీణమాయె ముదిమివచ్చె నెత్తికెక్క
తొమలపైని చేలమంచి పూచి జూచుచుంటి స్వామి
ఇప్పుడైన రావవేగ, యేల యిటుల పసుకలాడు

ఇంకవిన్నా జాలనమచు నీవిట దిగురోంది ప్రాంగి
కంటిలోన మిటులనేను కడవలమని గురియుచుంటి
అస్తమించు తారవలెను నస్తమయము నొందుచుంటి
నీవులేవ? యున్నావా? నీ బలవల చూపుజూడు

సాంప్రదాయమ్ములు గలిగిన

సాంప్రదాయములు గలిగిన యింటి యాడపడుచు నేను
నీ సిరితలం మెచ్చవింక నీదుదారి నడువవింక

పట్టుధోవతులను గట్టి పట్టు వస్త్రములను జుట్టి
పూలు చేతబట్టి పూల రంగనివలె వెడలితివిగ
ఇంటనున్న చెలికాడాని కింటినీదు దారిలోనుక
ఊరు తిరిగి వాహనముల ఉత్సవములు జరుప నీవు

ఒక్కమాట ఒక్క పత్ని ఒక్కబాణ మనుచుదెలిపి
నేరమంత తిరిగి నీవు దేవతాస్త్రీలయిలిసి గద
గొల్లకాంత లంగగూడి వర్ణశిల్పు నీవుతేయు
అలకాంతను నేనయితిని పరకాంతలు వచ్చిరైరి

మాయి గోత్రములను తెలిపి కోటినుండి జేరుచుట
తెల్పు పట్టుచుగ రధిగో దర్శనమును జేయుచుంట
అంటరాని వారిగలిసి యాలింగన మొనర్చితోవ
పట్టనంత చూడజాల పుట్టినింట కేనుటోయి

సాంప్రదాయ గర్వములతో చనువుపిడి తగవులాడి
అల్పవిభుని మధ్యలోయిటు అమరసేసు గోలుపోతి
ఇట్టెవచ్చి స్వామిచరణ సన్నిబొందు జనులనడుగ
అహముతేనివారె ప్రభుడు నాత్మకైన చుట్టమౌట

అహమువలన నీ విధముగ సన్నిహితులు ధ్వంసమయ్యె
అహమువలన జీవితమున నాత్మవిభుని బొందనైతి
అహమునొదిలి వినయముగను సత్యుతునిదె గొలుతునింక
అతనిచేమి యిష్టమగునో యాపనులను జేయుచుందు

వేడ్కకొలకు గోదుస్వామి

వేడ్కకొలకు గోదస్వామి వేడి నిన్ను నిలుచుట యిటు
పూవుతేనె పుష్పాడులను గ్రోలిన విరిజాజులివ్వ

తరులకొమ్మ రెమ్మలందు తరుణమునగు మొత్తలందు
పూచిన పువ్వురేకల మధుపుష్పమయ్యె నా హృదయము
వేడుకతోయి గోదుస్వామి వేడి నన్ను నిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును నీకునివ్వ

నింగినీలి యంబరమున నిలుచువేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటుకల నా హృదయము
ఆటలాడగాదు నిన్ను సరుగు రెంచుమని నిలుచుట
పూర్ణహృదయ బింబమునిది యార్తి తేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదులు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణబాల కిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రమలనన్ను కోర్కెగాదు
రుచియగు నా హృదయరేఖ కళ్ళమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసే క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరిములు నా హృదయము
ఆశతోమె తీర్చుకోంగ సరసిగాదు నిను నిలుచుట
అందములను నాదు నీదు సుందరమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల నిటుల నిన్ను నే నిలుచుట
మత్తుకొలకు గాదుస్వామి మరులుకొంది గాదుస్వామి
కోర్కెకొలకు గాదు లేక కోర్కెదీర్చమనియు గాదు
కొసను మిగులటుం నాదు కోర్కెలన్ని త్రుంపమనుచు

కారుమబ్బు పొరలయందు

కారుమబ్బుపొరలయందు కాంతిరేఖ యెచ్చటిదట
దిశలుక్రమ్ము చీకటులందు దీపకాంతి యెచ్చటదట

నిన్ను జేరు కాంక్షగూడ నిశ్చయమంత నేత్రస్ఫురించి
అంధకార తమసులందు వెదుకుచుంటి నీ కొఱకు
కారుమబ్బు లావరించి నాపైబడు శీఘ్రమైన
నిర్జనమగు యీ స్థలములు విభిన్నము గిరిపోత అడవులు

ఈ మనసుకు తలపులెన్నొ చిట్టబాట దారులెన్నొ
ఇటులె పోవుచుంటి నడచి యెటుపోదునో యటు కనక వినక
క్రోసులెన్నొ నడచితినిటు క్రోసుగింక నడిచిపోదు
కోర్కె దీర్చసంతోషము కొసవరకును నిటులె నడతు

గిరులవెన్నొ యడ్డునిలిచె గిరులనన్ని దాటిపోతి
నదులవెన్నొ యడ్డునిలిచె నదులనన్ని దాటితినిక
అడవులెన్నొ దారినిలిచె యడవులన్ని దాటితిగద
ఇంకనైన గానరాదె? ఈశ! నీదు నిలయంబు

ఏమిజరిగె నా మనసున యెటులనయ్యె చిత్రముగను
కోర్కెలన్ని దీరినటుల కోర్కెలన్నియును నశించె
కామములన్నియు నశించి శాంత్యమేదొ గలిగినటుల
నిన్ను జూచినటు నటింతు నిజము? చెప్పుమ? యంతయునిది

కారుమబ్బు పొరలలోన కాంతిరేఖ జూచుచుంటి
చిక్కనైన చీకటులను దీపకాంతి జూచుచుంటి
అణువణువున చిత్రముగను నిన్ను జూచుచుంటి స్వామి
నేను దీపమునను గలన? నిశ్చయము తెలుపలేను.

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి, నీ నడతల మార్చుకొనవు
ప్రభుని తప్పులెంతువేల, విభునినింద జేతువేల ,

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిచినావ,
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ ,
నోటస్వామి యని పలికెదు నెటకొ మనసు సంపుచుండు
ఇదియభక్తి, కాదు కాదు - ఇది చపలము వికృతమగును

లోకచింత నొదిలితినని లోలత బలికెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్మి విడదొక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొండలెన్నొ యెక్కెదవి,

ఎంతమంది మానవులతొ నెంతచిత్ర స్నేహములను
మాటలెన్నొ పలికెదవిల మధువులెన్నొ నొలుకుచుండు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొపలికి
కంటనీరు గార్చునటుల కాలుదువ్వి పెట్టెదవిల

చీమచిట్టుకుమన గుట్టిన చిదిపివేతు వెందుచేత ,
పాముజాడ వెఱపునంది పాఱిపోదు వెందుచేత,
పక్షిపైరు ప్రాణికుండ పరగ మంచె నెక్కితివిల
ఇన్నియాశలుంచుకొనుచు విభునిజేర గోరదగున ,

అపుడుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నియమమైన గొలువలేదు
కోరికలతొ యాచనలతొ కుందుచుంటిలోకమందు
నిందలాడ తప్పునాదె నిలిచితినిదె క్షమ నిమ్మ

నాకెవరును లేరు జగతి

నాకెవరును లేరు జగతి నాదు కష్టముల హరింప
నే నెవరికి గాను జూడు। నిన్నే కనినె నమ్మితినను

ఎవ్వరెవరొ చుట్టములట యెవ్వరెవరొ బంధువులట
చూడగ నిట్టు అందఱిను చిత్రముగగ। చోద్యముగద।
ఎవరికెవరు చుట్టములిల? యెంత చిత్ర స్నేహ రీతి
నే నెవరిని దరికి చేర నిన్నె తప్ప నమ్మను గద

బంధువులట నుంద నిమ్ము బ్రతుకెల్లను చిత్రము గద
పుట్టుటేమి? బ్రతుకుటేమి, గిట్టుటేమి చోద్యముగను
అంతలోనె యెన్ని యూహ లెన్ని యాస లెన్ని కథలు?
శాంతి తాను జారగానగు కాంచి యెగుల నేలరాయు

జగతి స్నేహ నీరసములు క్షణము క్షణము మార్పునొందు
అంతలోనె యూడి పాడి యలరు సుఖము ననుభవించు।
అంతలోనె రోష శోక మగ్నులౌల వ్యథల నొందు
ఈ విచిత్ర ప్రకృతులను నే మనుచును మదిదలంతు?

బ్రతుకు జగతి చిత్రము గద। బ్రతికి సుఖము బొందజాల
అడుగడుగున వేదన గద। అరయ వ్యథరె ప్రతి జీవికి।
సుఖముల కయి పరితపించు సుఖము చేరి కందదసలు
గాయపడిన లేడివలెను కలగి యసువు లాడుచుండు।

జగతి యూళ మమతలన్ని సర్వము త్యజియించితింక
నే నెవరికి దాపుచేర నీ పదముల నమ్మినాడ।
వేదనలతో నీ కొఱకయి వ్యథను జెందు కలహంసను
విమము। హంసగాని మిదిగో। వేగ పరమహంస గలుపు

విజయ

ఏ భగవంతు చేతిచలువో!

ఏ భగవంతు చేతి చలువో, యే పరముని తీపి చూపో,
ఈ జన్మమున నాటు కోర్కె యీ విధముగ సఫలమాయె.

తనువునందంత తేజమొచ్చె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు చిక్కులింక మాలి క్రొత్త దనము వచ్చె.
గత దినముల నాదిగుణములు గానరావు ఎటు జరిగెనో,
పూవు వలెనె విరిసి నేను పులకరింపు లెందుల కిటు?

నాది యనెడి భావములిక నాశమొందె నాదుమదిని
'నాదు లేదు' అనెడి సూత్ర నవ్య పథము దొరికె నాకు.
చిదిమిన దివ్య దీపమువలె క్రొత్త శాంతి గోచరించె
ఇట్టి త్యాగ గమ్యపథము ఎట్టి దేవదూత చలువో,

నిత్య రహిత సుఖమునందు నివసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర దివ్య పథము నేడు కానిపించె.
స్వచ్ఛ వికసిత గంగవోలె స్వచ్ఛమైన బలము దొరికె
భక్తి యనెడి మధురఫలము రక్తిమీర నిచ్చిరెవరో,

కోరికలను కోసలు తెగెను క్రోధమడంగ దూరమేగె
శ్రీ పదములు నా మదిని నిండులాడె సుందరముగ,
ఇంద్ర నీలమణులవలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీది మీగడవలె భక్తి చిక్కనాయె నేడు.

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కర్త జాగృతులలో రక్తిలేదు.
పరమ పురుష! నీదు భక్తి పరవశించి తప్పితి స్పృహ,
చిత్తమందు కరుణ దలచి శ్రీ పదముల చేర్చుకొనుము.

ఇదియే చివరి మహాప్రస్థానము!

ఇదియె చివరి మాట స్వామి! ఇదియె చివరి పాట స్వామి!
మాటమంతి యుండదిక మనవి వినుము స్వీకరించి!

కదలలేను మెదలలేను వెదురు ముక్క గతి నిలుతు
నీదు దారి నీ స్థలము నిలిపి ...
చేతుల నిటు ప్రాపించితి ...
కనికరించి యిప్పుడైన గావ వేగ రావలెను!

కనులయందు పొరలు క్రమ్మె కంటిచూపు తగ్గిపోయె
కనికరించి యరుగు వెంట గాంగలను నిన్ను గూడ
లోకమంత చీకటగను నీవు వెలుగు ప్రసరింపుము
నేడో రేపో! నాదు యాత్ర, అంతముగను తెలుపుచుంటి!

పలుక మాట వినగరాదు బధిరత్వ్యె చెవుల నిండె
అలచి యలచి బంధుజనులు అరచుచుగను ... చంద్రు
చెవులయందు వినబడుటను చెలగు ... ధ్వనులు
సన్నమైన మురళి వినగ జాలను ...

ఇకనెపుడో ఆహా మెప్పుడో, అదియు సరిగ తెలుపలేను?
నిదుర నెప్పుడు పోవగలనో నిజము నాకు తెలియదు గద,
గత దినముల స్మృతులు నన్ను గుచ్చివేయు పరమ పురుష!
జరామరణ శోకములను జాగృతినయి తెలియుచుంటి!

తెలుపుటకిక నేమిలేదు, తెలిసి యుంటె, తెలుపు నాదు!
కనగలేను వినగలేను పిలువలేనిక చేయలేను,
ఇంక నిన్ను పిలుపను మతి యుండి నిన్ను దలపను మది!
మరల జన్మ మివ్వబోకు, మరల నిటుల వ్యథల నీకు!

[illegible]

వరము లడిగి వ్యథనుజేయు

వరములడిగి వ్యథనుజేయ। వాంఛలడిగి క్రుంగదీయ,
విలాపమున్న నన్ను ధరను నీలబాదిచేసి గలుపు।

అంబరమున తారవోలె నలరుకోర్కె లేదు స్వామి।
చుక్కలందు చంద్రునివలె జొక్క నాకు శక్తి లేదు।
దివ్యకిరణ మండలమున దీప్తనవగ శక్తి లేదు।
నన్నుధరణి జన్మనీక నాదు త్రోవ మాపివేయి।

వరము లిత్తు వేమొ నీవు వరముల మఱి నేమగుదును?
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు।
కన్నుమిన్ను గానకుండ కఠినమనను నయ్యెదనిక।
మొదలికొత్తు భ్రష్టుడనయి మోహవ్రాల జనులనవ్వ।

లోకనాథ। తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంది సుఖములంది కూర్మిమోద ముందలేదె
నేను సుఖము అందగలన? నీవరముల జీవనంది?
వరములేల విశ్వభర్త। వచనమిమ్ము కరుణప్రోవ

కనుట వినుట కాదు స్వామి। గలిగినమది యనుభవములు
పొందుచుంటి కావున నిటు వేడుచుంటి యెదురునిలిచి
వరములొద్దు। కోర్కెలొద్దు వరుసలెన్నొ కలుపవోకు
నీవెనాకు వరసవాపి నీవెనాకు దిక్కుమొక్కు

వారసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంట
పంచభూతములను గలుపు పరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులుగ స్వీకరింపు

ఇంతటు నిక యీ కథసరి!

ఇంతట నిక యీ కథ సరి। ఇట్టి నేను గనలేద మఱి
ఇంతటనిక యీ మొఱసరి। ఇంక నిన్ను పిలువను మఱి

ఒకడ యిప్పుడ జగతిలోని యార్తి వ్యధలు వినగ నగును
అటువయిపుడు నిన్ను జేర నార్త ఘోష వినిగ వచ్చు
ఇంట బయట చీకటిగద। యిలను బ్రదుకు బరువు గాగ
బ్రతుకలేక బ్రదుకు చుంటి బ్రదుకు బరువు భారమవగ

అన్న వస్త్రములను బొంద నలమటించు వారలెను యిలను
పిలుపు నీద రాలు వెదకి నింగు తెంపు లిపుడ నలెను
ద్రవ్య హీనులిలను ద్రవ్యశుద్ధి గన్న యెలుప జేయుడు గద
ఏమి సృష్టి స్వామి! నీదు ఈ ప్రపంచ చిత్ర రచన!

పరుల దుఃఖములను జూచి పలు విధముల మది కృశించు
ఒకటి కంట నీరు జూచి నాదు కనులు చెమ్మగిల్లు
నేను జూచి శోకమందు లేమి నాదు మఱచి పోదు
ఏమి చేయలేక నేను ఇలను ముఖము దాచుకొందు

జీవకోటి వ్యధలు జూచి జీవ మేలయించు రోదు
ఏల యిటుల వికృతులను వెలయజేసి తివుదమివి!
ఇలను జూదజాల బ్రతికి ధరను శాంతి బొందజాల
ఆర్తుల నిటు గావు స్వామి నాదరింపు ప్రాణుల నిటు

ఇదిగో చిక్కి శల్యమైతి ఇదిగో నేను పోవుచుంటి
నాదు బ్రదుకు వేదనలతో నలిగి ముక్కలాయె గనుము
నాయుసు పుల నోములుచుంటి। నాదు వ్యధలు భస్మమవగ
నీవె జగతి నిలిచి మఱియు నీదు చిత్ర నాటకమున

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు కోటబిలని విన్నవింప
వివరముగను నాదు కథను విశదముగను దెలిపితి గద

లోకమందు నెవరులేరు। లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసిలొగ్గితినిటు
కథను దెలిపి చింతి వలదు కరుణ గలుగ గావ మంటి
పూవు దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేఱు నాకు
నీదు కరుణ సోకు వఱకు నిరతము విదె నా పనియని
ఇంక నెటుల విశద పఱతు? నిది పలుకనె దెలుపలేద?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల।

నీయనంత గుణగణముల నిత్యము నిటు పాడెదనని
వినుము జేరునంత వఱకు నిదురబోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద।
పాపనొరిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల।

పాతపాట పాడ జాల। పాత పలుకు పలుక జాల।
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ।
నా మనసున యేమిగలదొ నయము మీర దెలిపి తెపురా।
చెప్పి జెప్పి విసుపుబుట్టె చెవిటివాడ వేమొ స్వామి।

మఱల దెలుపుచుంటి స్వామి। మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సుప్తు లొద్దు।
మఱల మఱల జన్మ నీకు మఱల మఱల వ్యథల నీకు
అసలు నేను లేక నీలొ నంతరింతజేయు స్వామి।

దివిజ మేఘ జలము నుండి

దివిజ మేఘ జలములనుండి భువికిరాలు బిందువునుగ।
పుడమి తల్లి వేదనలను పులకరింప నేగు చుంటి।

స్వచ్ఛ శుభ్రకాంతి తోడ సచ్ఛదేవ కాంతవోలె
దేవగురుని దృష్టివోలె భువనములను నేగుచుంటి।
ఆదిదేవు కరుణ జూపు నభయ హస్త ముద్రవోలె
విశ్వ విభుని దూత వలెను వేగ నేను పోవుచుంటి।

ధరణి బీటవారి స్వామి దయను వేడ దోసిలొగ్గి
ఆర్తిని విని ప్రభుని పంపునంది తరలి పోవుచుంటి।
స్నిగ్ధ ముగ్ధ ధవళశ్వేత శ్రీలు విరియ బాలవలెను
అతి వయ్యార మొలకజేయు నప్సరసగ నేగుచుంటి।

పుడమిపైని వ్రాలి భువిని పూర్ణతేజముగను జేసి
సస్య శుభద పథము జూపి నవ విధులను వింపితి గద।
సకల జీవ రాసి మిగుల సంతసింప ముదము నొంద
శిలల గిరుల కడిగి కడిగి నలుపు తెలుపు జేసితిగద।

కుసుమములకు దావినిచ్చి కూర్మి రసము ఫలములకిడి
చిగురుల కతి క్రొమ్మెరుగుల చిగురులంద జేసితిగద।
విశ్వమంత మంగళమయి వేల దీపములు వెలుగగ
బాష్పమునగు నాదు కనుల హర్ష బాష్పములు వాలికెను।

నేను నేడు లేను భువిని నే గలిగిన రూపులేదు।
అఖిలలోక సుఖము కొఱకు ఆత్మసమర్పణము జేసి
వరుల శాంతిలోనె సర్వ ఫలముల చవిచూపితి నిటు।
ఇటులె నన్ను సృజనజేయ యుండనెప్పు జన్మలైన।

ఏ స్థలమున నీవుగలవో!

ఏ స్థలమున నీవు గలవో యాస్థలమున నేనుండెద
నీదు నామములను బలికి నీపదముల సేవఁజేసి

నీలి మేఘములను నీవు నిలిచియుండ జూచి నేను
వనమయూరినయి నటనము నొనరజేయుచుంటినగద
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియు నచ్చెకటుల యుంటివి ప్రభు

సుమసుమంబు మధువుగనను సూక్ష్మముగను సుంతజూచి
భ్రమరమునయి తూలి భక్తి భావగీతి బాడుచుంటి
నాదుభక్తి గీతినచ్చి నవపులకలు గలిగెన మది?
పులకరింపు గలిగినదని పూవుదెల్పు చున్నది పర

మధువసంత ఋతువునందు మదనుడవయి యుంటజూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూ యని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు నవరసములు విరిసెన ప్రభు
విడువకేమి, నవచిగురుల విందు నివ్వ కలరింపగ

నేను నీకు సేవకుడను, నీవు నాకు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను బ్రోవుజేసి
మోత బరువులన్ని నేను మోసినేన జేసెదనిక
ఉండమన్న చోట నుండి యాగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజకణము నేను నీయఖండ లేఖనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నిన్నె కలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

ఎన్ని జన్మ లైన గాని/

ఎన్ని జన్మలైనగాని యీ భూమిలో సృజియింపుము
పుణ్యభూమి భారతిలో — పుట్టి గిట్టు నటుల జేయి

ఈ దేశపు సంస్కృతిలో నే సువర్ణ జ్యోతి గలదో
నా మనసున జీకటులను నలుదెసలకు జెదర జేయు
మణి మంటపమందు దీపమాలవోలె భాసిల్లును
శాంతి నిచ్చు నీ సంస్కృతి సంస్కారము నెటుల మఱతు

ఈ దేశపు మునులు ఋషులు యే స్వర్గపు దేవగురులో
యాజుష మంత్రములు నన్ను నవుడె దేవతుల్యు జేసె
మనిషిని మాధవుగ జేయు మంత్ర మెటుల గనుగొనిరో
భక్తి మీర స్తుతుల జేసి ప్రణతులిడుదు మోకరిల్లి

ఈ దేశపు కవి కల్పన యే భువనమునందు గలదు
మందమందపు గొల్ల వలెను మనుజుల నందఱిని పలుపు
సత్యము శివ సుందరములు సౌందర్యము అడుగడుగున
విశ్వ విభుని జేయిలను విమలదారు లమరించిరి

ఈ దేశపు చతురశిల్పి యేవిరించి సహపాఠియొ
వెన్నపూస పిసికి నటుల వన్నె జేసె నల్లరాళ్ళ
అపురూపపు శిల్పములను నడుగడుగున వెలయ జేసి
భువిని దివిగ జేసిన నా పూజ్య శిల్పులను స్మరింతు

విశ్వ విభూ, వినుము నాదు విన్నప మొకటాలకింపు
నీదు సేవ మాతృసేవ భేద మేమి లేదు గాద
స్నిగ్ధ మాతృ వదనమునయి శ్రీతిలకము నీవె గాన
జన్మభూమి జేరి గొలుతు చలియింపక భక్తి మీర

విజయ మంగళమును గూర్చు!

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథములను నడుచు నూహ గలుగ జేయు స్వామి

విశాల స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయమిచ్చి
జ్ఞాన పథము నందు నడుచు జాగృతులను గలుగజేయు
లేమి హింస పీడలను లేశమైన మిగులకుండ
నీవు దిద్దుబాటు చూడు నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి వెలయునట్లు దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ ములను నుండి దాటి చేర్చు
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని మనుగడ శాంతి సుఖము నిచ్చి
జీవన శివ పథములగు జీవితమును నడుపు నటుల
దానవసత్త్వ దుష్టశక్తి మంతరింప నీవు దునిమి
స్వర్గసీమ చేయుము ఇలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సుధా మేము నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానపు తమము దొలగి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు దివ్యలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి విజయము దెలియ కరుణ జూపు
భువి దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద

విషయ సూచిక



ప్రతులకు

పి. దుర్గారావు, యం.ఓ.యల్

చెరుకుపల్లి పోష్టు. (వయా) నక్రేకల్

నల్లగొండ తాలూకా నల్లగొండ జిల్లా

విజయ

ఇక్కట్టులను గలుగజేసి

ఇక్కట్టులను గలుగజేసి యింక నన్ను వ్యధ సలుపకు
చక్కగనను జేరదీసి సఖునివలెను బ్రోవరాద

నిన్ను జేరగోరుచుందు విన్నపముల వినవదేల?
ఎన్నొ ప్రశ్నలేసి నన్ను వెనుకజూచి జూపెదేల?
చాలు చాలు నీదుపోరుడు సరసములిక నుపుజేయు
త్రిప్పుజాడలెన్నొ జెప్పి తిరుగవెడల మనెదవేల?

ఎన్నొ దూర దేశములను నేగి తిరిగివచ్చితిటుల?
రక్తసిక్తమాయె స్వామి రాళ్ళ పదము లొత్తుకొనగ
ఇన్ని దినములాయె నుగంటి యింక నాదు దిగులు దీర
ప్రేమ చూపబిలువవేమి? ప్రియములెన్నొ దెలుపవేమి?

పూవువోలె పరిమళించి పులకరింప మనెదవేల?
రెండునాళ్ళ ముచ్చటగద యెండి రాలిపోవుటగద
నలుగురు ననుజూచి నవ్వ నవ్వులాట సేయుకొనక?
నన్ను జేరదీయు మింక నాదు మనసు పల్లవింప

సన్నగనను వేలుజేసి చిన్నచూపు జూడబోకు
నిన్ను జేరబోవు కోరికె నన్నుతియుదె విన్నపమిదె
అలసటలను గూర్చబోకు నలసితోతి నెపుడొ స్వామి
మాటలయిటు ప్రొద్దుబుచ్చి మదిని చింత పెంచసేల

నాదు కోర్కె లేమిలేవు నాదు ఆశ లేమిలేవు
మాటమంతి పొయ్యజేసి మనసులను బ్రోయబోకు
సుఖము శాంతి గలుగజేసి శోకవెతను వేరుసేయు
అంజలులివె స్వామి నీకు నాదరించు శీఘ్రముగను

చందమామ వెన్నెలవలె

చందమామ వెన్నెలవలె చయ్యన నను బ్రోవరాద
మినుకు మినుకు తారలవలె మిలమిల మెఱసెద వదేల,

నీదు విందు నెమ్మొగమును నిర్మలముగ జూడదలచి
తెల్లనైన వలువదాల్చి యల్లన విట వేచియుంట
నీ వికాస పూర్ణబింబ చారుజ్యోతి జూపవు గద
విదియ చంద్రు హీనకాంతి విరియు రేఖలేల స్వామి

నీదు దివ్యకాంతి జూడ నిశ్చయముగను తపనజేసి
నవ్య నృత్య కర్తి యగు ధన్యశిఖి వలెను నుంటి
జల సమృద్ధ వృష్టి నీలి జలదపటలి జూపవు గద
జల విహీన ధవళ కాంతి విరళ మేఘమేల స్వామి,

నీదు చిత్ర నర్తనముల నిత్యము నిల స్మరణజేసి
శ్వేతవర్ణ కాంతులీను శ్రీ పద్మమువలెను నుంటి
స్వర్ణారుణ దీప్త లోచను సప్తరథుని జూపవు గద
శుభ్ర ధవళ చంద్రబింబ సొబగులేల స్వామి నాకు.

కోటి మదనతేజ నీదు గుణము లివి స్మరణజేసి
గోకులమున రాధవోలె క్రుంగి యెదురు జూచుచుంటి
మోహన మగు దివ్య మధుర మురళి పాట పాడవేమి
వరగ విభున సుఖము లొసగు పల్లెపాట లేల స్వామి,

ఒకటి యడుగ లోకనాథ యొకటి యిత్తువేల నాకు,
మర్త్యతలపి గమ్యములను మాయ లెన్నొ జేతువేల,
విన్న పేద నీదు చరణ నిత్య భక్తి వదలజాల
నీదు మనసు కలుగు వఱకు నిన్నె మదిని దలచుచుందు

చంద్రకాంతు లెందుకని?

చంద్రకాంతు లెందుకూ—ప్రసన్న భాష లెందుకూ?
ప్రభువియోగ తాపమునకు బరితపించు నా మదికి?

రాజహంస విపినంబాడు రగులు హృదయ వేదనలను
పతినగు పతి విడిచి చనియె పరిణామ చేయుమాను
అతసికోలను ఆశలవీచి యాగసమును బాలు పాలు
మధుర భాషలెందుకూ—ఈ—మందహాస మెందుకూ?

నాటినుండి నేటివరకు నా మనసున శాంతిలేదు
నిదురలేదు నీడలేదు చెదురు కురుల కుదురులేదు
మలిన వస్త్రములు ధరించి మరుభూములు వెదకు నాకు
మదనగీత మెందుకూ—ఈ—మధు వసంత మెందుకూ?

ప్రళయమయ్యె నాదు హృదిని పరులెరుగని విషాదవీచి
పతివిజ్ఞాన కొరకు క్షణము బ్రదుకలేను నిజము వలె
అటుపోటు నలిగిపోడ నార్ద్రపుగు నదు మదిని
శాంతిగీత మెందుకూ—ప్రసాదనాద మెందుకూ?

మనసు చెదరి మాటరాక మౌనముద్ర దాల్చి నేను
గాలితెరుగు ధూళివలెను తూలిపోలి పడుచుపుంట
ఆశలన్ని మాసి దీపమారిపోవు వేళలందు
ప్రేమగీత మెందుకూ—ఈ—ప్రియవిలాప మెందుకూ?

హంసదెలుపు నాత్మవిభుకు నలదు నాదు వలపుతీట
ప్రభువు వచ్చువరకు నేను బ్రదుకనేమొ పుడమిపైని
'నీ కొరకయి యెదురుజూచి నిరతము మది బరితపించి
అసువు'లిడిచె ననుచు జెపుమ యతని శాంతినొందు మనుమ

ఇంతియేన నా వినతులు ?

ఇంతియేన నా వినతులు? అంతియేన నీ మౌనము?
ఇదియువింతె। అదియునంతె। యెన్నటికిది యంతమగునొ।

చింతలన్ని యొదిలి నీదు చింతలందు మునిగిపోతి।
పగలు వెనుక రాత్రి జరుగు పరగ రాత్రి వెనుక పగలు।
ఇటుల గడచిపోవుచుండె నెన్నొ వర్షములు గడచెను
చింతమాన నెందుచేత? పంతమాన్ప వెందుచేత?

పగలు రాత్రి యొక్కరీతిఁ జరగ దలతునేల యిటుల?
రాత్రి పగలు నీదు చింత రతిమునుగుట వలననేమొ?
పగలురాత్రి యిటులగడువ పరగమిగుల సమయమెపుడు?
నీదు శక్తిఁ బ్రోద్బలంబు నీదు శక్తిఁ దెల్ప వారు

తానెక్కడదెపు దురయమొందు? పద్మమెపుడు వికసమొందు?
చందమామ నిండుతెరలు జగతినిండ నేసమయము?
అన్ని మఱచిపోతి స్వామి అంత చిత్త భ్రమతమాయె
నన్ను నేనె మఱచిపోతి నిన్ను గొల్చి నాటియితిని

క్రుక్కిపోయె దేహమంత మూర్ఛమాయె నాదుమనసు
నిన్నుగొందు వెదనలతో నిన్ని వేళల దెచ్చుకొంటి
ఏలనింక రాసరావు? ఇంకనేల ముందువెనుక,
నాతనముల నీకనేమి తెలుపగలతొ తెలుపరాద?

మనుజు మూఢవాదనంచు మతిని భ్రమల గలవాపొమొ
నానిమూర్తి నరతునంచు భ్రాంతినీకు గలిగెనేమొ
భజనలు సేయుదాను నీవిటు మరి దలపదగున,
ఇంక దూర మొచ్చితిగద యింక నిన్ను తేరెదనుము।

కంటశోక మిందుకనే!

కంటశోక మిందుకనే కలవరించు టిందుకనే
పతిగ తలచి మాలవేసి పతిగ మారినందుకే

కుముద చంద్రకాంతి కొఱకు కుమిలి కలవరించినటుల
విభుని జేరి పరవశింప విరహమొందు చుంటినిగా
రూపుజూపు వెందుకిటుల? రూపమొందు వెందుకిటుల?
మూర్ఛనంది దెసవిదప్పి మునిగిదేలు టిందుకే

నీరులేని కొలనులోని నీరసమగు మీనమటుల
ప్రభు వియోగ తాపమునను బరితపించు చుంటినిగా
తాళిగట్టు టెందుకిటుల తరలిపోవు టెందుకిటుల
పిదమీటి శోకాగ్ని పీడిబాదు టిందులకే

మధువసంత మాసమందు మావిపూలు అరలినటుల
ప్రభు సమైక్యవాంఛగూడి బరితపించుచుంటినిగా
సప్తపదుల వేసి నేడు సరసమంత టెందుకిటుల?
మలిన వస్త్రములను దాల్చి మదిరుదించు టిందులకే

పృథివి మేఘ జలలకొఱకు బీటవారి నటుల నేను
ప్రభుని హృదిని మోముజేర్చ పరవశమగు చుంటినిగా
కరగ్రహణముజేసి నన్ను కరుణజూడ వెందుకిటుల?
దీనముగను దిశలఁజూచి దిగులుచెందు టిందులకే

తలచి తలచి లోకమంత తర్కనెత్తి నన్నుజూచి
కలను పతిగ స్వీకరించి సిరులనేమి బొందెననుచు
వారి పలుకు నసహ్యరోసి పరుని విన్నవలచి ఇటుల
కలవుకాదు దివ్యపురుష శ్రీపతిపతి బుజూపవప్పు

కాగలదేదో కాకపోదు !

కాగలదేదో కాకపోదు రాగలదేదో రాకపోదు
ఇంత వంత మేలస్వామి యిలను వేల్పు నీవె కాదె!

జన్మ దుఃఖమని తలచుచు జడభరతుని రూపుగాల్చ
నే గలనని యనుచు నాతో నిలిచినీర మాడెదవిక
దాసకొల్చి మోకరిల్లి దయను బ్రోవమని యడుగగ
చేయిత్రిప్పి మోముత్రిప్పి చరచర యెటొ వెడలెదు గద

లోకకర్మ జలధియందు వికలుడనయి నే తపింప
'తరణి యిదిగొ' 'దరులు ఇవిగొ' 'దరిని జేర్తు' నని బలికెదు
నిజమిదికద యనితలంచి నీ కొఱకయి కదము త్రొవ
'ఇటు లెరమ్ము' 'రమ్మ'టంచు నిష్ఠ జారిపోయెదవెటొ

'సకలము మాయ' యనుచు నేను స్వార్థచింత నందియుండ
'భయములేదు 'లే' దటంచు భద్రముగను బలికెదవిటు
'పరికద' యనితలచి నీదు సారస పదముల భరింప
పాదుకలిటు యొందుచున్నదిని పదము లెపుడొ మాయమగును

దారితప్పి బాటమఱచి దైన్యమునను నే కృశింప
పథికునిగను కలిసి నన్ను 'పథము జేర్తు' నని పలికెదు
కొంత దూరమేగి నాతో 'వంతమాను' మనుచు బలికి
వెడలిపోవ తిరిగి మఱల వెనుకటి దారుల కేవత్తు

మానినిగొ నిచ్చుచుంటి మదిని ప్రేమ వెల్లువవగ
స్వీకరింప లేదయింక చింపి తునిచి ధూళిగలుప
అంతకాని యుంతులేని యలసటలను చేయబోవు
చేతులెత్తి మ్రొక్కుచుంటి చేరదీసి దీవెనిమ్ము

బంధములను విడగజేయుము

బంధములను విడగజేయు బాంధవుడని దలచితి నిను
బంధములను చిక్కితినిదె భవమునందు బందినయితి

రాత్రిపవలు గడచిపోవు రయమున నిల దినములన్ని
కాలగమన మేఘపటల గడచిపోవు శాంతిలేక
నేనుగూడ గడుపుచుంటి విరహమగు దినములవలె
శోక మొలుకుచుంటి కంటి చుక్క లొక్కటొకటి జాల

కదలి అలల తరగలేల? కడలి క్షణము శాంతిలేక
రుదనజేయునేల నిటుల? వేదనలతొ నెవరికొరకు?
అటులయుంటి నేనుగూడ అర్ణవమున ఘోషవలెను
అలయుచుంటి బొబ్బలెట్టి 'హా'యని కరుణింపవుగద

నింగితార లేలమెరయు? వెలిగి రాత్రులందు రోజు
మాసిపోవవేల చేరి మౌని శాంతి నొంది పొంది
శూన్యమందు నటులయుంటి చుక్కలవలె చోద్యముగను
నీదు దారి జూచుచుంటి నిలిచిదారి దీపమువలె

కంటినీటి జాలలివిగో కడలి గలియ నేగుచుండె
అలసిపోయె నీ అడవులు వినిన యడవి మృగములన్ని బెదరె
శోకయుక్తనైతి నిదిగో చూడు ప్రేతరూపనైతి
చింత నిన్ను గూడ కట్టు చిత్రమువలె నేనయితిని

నా విషాదగాధ ముగిసి నవ్యజీవ మెపుడు గలుగు?
జగతి బంధనములనుండి జరిగిపోవు టెపుడు జరుగు?
ప్రియబాంధవ పిలుచుచుండ ప్రేమజీవ రావవేగ
ఒక్కసారి పిలుపు వినుము అంతనెపుడు పిలువస్వామి

అరచి యరచి పలుకలేను!

అరచి యరచి పలుకలేను, పిలిచి పిలిచి నోరు నొచ్చె,
మనసులోని మాట నీకు మర్మముగను తెలిపెదనిక,

ఆటుపోటు అలలవోలె ఆత్మ విధుర, యాచి విలపించి
నా మాటలు వినగరావా, విని యుగూడ మరిగరావా,
అందులకిటు మౌనముగను సుందరముగ తెలియజేతు
జలజపత్ర హిమబిందువు జారి కొలను కదలునటుల,

వినుతఫాను గాలివలెను హోరుహోరుమని విలపింతిగద,
దరికిరావా నాయలపులు దయగలుగదు విని యుగూడ
మూగవోలె బలుకలేక మూగసైగ తెలిపెదనిక
ఉదయపవన వీచికలా ఊగి సుమము విరియునటుల,

భూమికంప మొందినటుల భూమి బ్రద్దలైనయటుల
పెదవులదర గుండెలవియ పెద్దకేక వేసితిగద,
మాటమంతి లేని నీకు మధురముగను తెలియజేతు
మధువసంత వాటియందు మధుకరములు పాడినటుల,

అగ్నిపర్వతములు పగిలి యాకసమును దాకినటుల
వేదనతో నీకై అరచి రోదనముల తెలిపితిగద,
నీదు మనసు కరుగదాయె నిర్మలముగ తెలిపెదనిక
మౌని లోకరీతి నాదిలి మౌనముద్ర దాల్చినటుల,

నరనరక్తి భావకుడను విరసమేల స్వామి నాతో
ఎడము నాకై సుదినమందు నేకమగుదు విస్మితాంధి
నీ సువర్ణ జ్యోతియందు నేను లీనమగుట నిజము
అదిసమున నేమనియెద, అలుకభావ మెటులటుగునా,

తరలిపోకుమ నన్ను బాసి

తరలిపోకు నన్ను బాసి తాళగలదో లేదో జూడు
మరచిపోకు నన్నువదలి మధురఫలము రుచులజూడు

భజనచేయ చేతగాదు, భక్తిపాట గీరిరాదు
పాటపాడి యాటయాడి పలవరింప చేయలేను
మోమునెత్తి యెటులనీతొ ముద్దుమాట పలుకగలను
నీదునామముల దలచుచు నీలిచెరల నాటుకుంటి

పూవులెన్నొ తెచ్చి నిన్ను పూజసేయ సిగ్గులగును
మాలనొకదను చేయ నాదు మదిని యేదొ తలపులగును
మోమునెత్తి యెటులనీతొ ముద్దుమాట పలుకగలను?
నీ యెదుటను నిలువజాల నీదుచాటు నుండగలను

మనసులోని భావములను మదిని కలచునటుల నీకు
పాటలందు పదములందు పలుక నాకు తెలియలేదు
నామనసును తెలిసినీవు నన్ను కలియవత్తు వనుచు
కోర్కె నాసపడుచునుంటి విధమదేమి యడుగనొకద,

నీదుపేరు నోటపలికి నిన్నుపిలువ నొప్పదు మది
సిగ్గుతెరలు నా మనసున సిరివన్నెల నొలకజేయు
నీవురాగ నేమిజరుగు? నిన్ను పలుకరింప గలన,
మాటరాని పెదవివిప్పి మదినిమాట తెలుపగలన?

ఇటులనేను పలుకలేను ఎదురునిలిచి ప్రభునితోడ
స్వామివచ్చి 'ఏమని' నను పలుకరింప నిటులనేను
పలుకుపాటలేక స్వామిపదములపయి వ్రాలెదనిక
కంటనీరు తొణకుచుండ కనులుమూసి మోమెత్తుదు

శూన్యమైన నా హృదయము

శూన్యమైన నా హృదయము సుడులురేపి తిరుగునేల,
పాడుబడిన కొంపలోని యెలుక నేల కదిపెద విటు,

ఆకురాలు శిశిరమువలె నా కలలన్ని నేలరించి
మోడువలెను నా మిగిలిన మోడశూన్య జీవితమున
మరల చిగురుటాకు తొడ వసంతల తుళ్ళింతలు చేసి
నవ వసంత రాగములను నా మది పులకింపనేల,

తీగలవలె నా హృదయము చిమ్మ చీకటులను క్రమ్మి
చీకటందు చీకటి యయి చింతచేయు నాదుమదికి
మరల చంద్రరేఖ చూపి మనసు తలపు మార్తువేల,
వెన్నెలలతో నా మనసును వన్నెచేల చిలికెద విటు,

ప్రేమహాధార యింకిపోయి స్నిగ్ధకాంతి తగ్గిపోయి
దీప్తినుడుగు ప్రమిదలోని దీపకళిక వలెను నుంటి
ప్రేమహాధార లందజేసి స్నిగ్ధకాంతి పులక లిచ్చి
రాగములను మోదములను రంజనముల దేల్తువేల,

అంతులేని మార్గమందు నాకు లేని పథికుడనయ్యు
నీదు నామమును స్మరించి నిర్మలముగ తోవుచుండ
తీరములను గజగజజేసి ద్వీపములను సృజనజేసి
తీయని సుఖమునను నిల్పి దీప్తినేల నిచ్చెదవు,

నీదు జ్యోతి గలిసిపోవ నిధులు నాకు లేవ, స్వామి
బంధనముల విడగజేయు బాధ గలుగునేమొ నీకు,
మూర్త మోదములను చిలికి యాకలేల జూపెద విటు,
నిప్పుతేర దారిజూపు నీకయి భ్రమచెంది తిటుల,

పతివి నీవు సతిని నేను

పతివినీవు సతిని నేను పగయదేల నీకు నాకు?
కలిసిమాట లాడరాద, నిలిచి పలుకు పలకరాద?

యుగయుగముల ప్రణయము ప్రభు! యుగయుగముల బంధనమిది?
ఇదిగో! సూత్ర మీ ముడులును విధి యఖిలము నీకు దెలియు
ఏలయిటుల దూరమునగను తలగి తొలగి తిరిగెద విటు?
ఒంటరిగను నొంపిరి నన్ను నోరచూపు జూడదగున?

ఈ విరహ మదెన్నినాళ్ళు? ఇట్టి శోకమెన్ని నాళ్ళు?
మింటిచుక్కలెన్నొ కాదు కంటిచుక్కలన్ని రాలె
పక్షివోలె యెగురుచుంటి, పరుగులెత్తు మృగము వోలె
చేపవలెను స్థిరములేక చిక్కిమంటి నాదు ప్రభుకు.

అబలవలెను నలిగి యుంటి నాత్రినన్ను ప్రోవమంచు
దాసివలెను నలిగియుంటి దాస్యవృత్తి జేతుననుచు
ప్రేయసివలె నిలచియుంటి ప్రియము జేయ రమ్మనుచును
భార్యవలెను ప్రక్కనుండి పరిచర్యలు జేతుననుచు.

రావదేల యొక్కసారి, రావదేల నన్ను కలిసి
కంటినీరు తుడిచి నన్ను దరికరించు కోర్కెలేద?
ఇటుల నన్ను వ్యధను బడుట యిష్టమైన కార్యమేమొ
విరహబాధ సలుపజేయ వేడుకైన చర్యయేమొ.

ముఖమునకును మెట్టులెత్తి చోద్యముగను వేలుబడితి.
నీదు మర్మమును దెలిసితి నిజపథమును దెలిసికొంటి
మదిని వెతలు తెల్పు వినుము! హృదిని వెతలు ఘోష వినుము
ప్రళయమైన నాదు మదిని ప్రతి బింబము జూచు కొనుము.

భవసముద్ర మీదలేను!

భవసముద్ర మీదలేను భవబంధ మొదలలేను
భవములోని పాశము నను బట్టియిటుల బందిచేసె

మనిషి నడచు బాటయందు మర్మముగను బయనమైతి
అడుగడుగున దుఃఖపీడ అడుగుదెంచి చుట్టివేయు
సుఖము దూరముగను నిల్చి సుస్మితముగ సైగచేయు
దరికిచేర దూరమేగి జరిగి నన్ను చింతబఱచు

నడచుచేయు యాత్రయందు నడచినడచి వెనుకబడితి
అంతులేని యాతనలతో యాత్ర ముగియదెందుచేత?
గుడులు గోపురములు అవిగో గోచరించి మురియజేయు
అంతలోనె చిత్రరీతి నగుపడకటా మాయమగును

నేను నడచు మార్గమందు చీకటిపడువంక బోతి
వెలుగుకిరణమందుకొనగ విసుగులేక పయనమైతి
శాంత పర్ణకుటి యది యదె చల్లగ మదిగోచరించు
నడచుచున్న కొలది జరిగి నను దూరము చేయుచుండు

నీటిలోని చేపవలెను నిలువక నెటు యీదులాడి
చేతులవిసెగాని దరికి చేరలేక విఫలునైతి
ఆవలిదరి యగపడునదె ఆత్మవిభుడు గనపడునదె
దరికి చేరుచున్న కొలది దరులు జరిగి దూరమగును

ఇటుల యాతనెందుకేల? యీ ప్రయాణ మెందుకిటుల?
నడుము బొందు వాకలవిల నరుడు భ్రమయ నెందుకిటుల?
నరుని బిచ్చవానిజేసి నటుడు నవ్వులీల మేమె?
ఈ లీలల యంతుమాపి నిలయమొసగి కరుణగావు!

రాత్రి వేళ ప్రొద్దు బోయెను

రాత్రివేళ ప్రొద్దుపోయె రానివేల యింక స్వామి?
ఇటుల [illegible] గూర్చి పిడుగారు, పాడినాదు,

సంధ్య వేళ [illegible] దీపముల [illegible] వెలిగించె జగము
మాటుమణిగె [illegible] మాటలయ్యె దలచ [illegible]ంత
దీపము[illegible] [illegible] వెలెను జూచుచుంటి?
నీడ వలెను [illegible] నీ హృదయము [illegible] కొనవ?

రాత్రియం[illegible] [illegible] తోసి [illegible]వ్యము[illegible] [illegible]గుల మధ్య
తెల్లనైన [illegible] [illegible] వెలసె
పచ్చనైన [illegible] తో [illegible]రియు [illegible]లల
కలిసి మెలిసి [illegible] సాగె గంగ యమున ధారలవలె

నల్లనై [illegible] తెల్లసిరిగు మోముజూచి
జలజపత్రి సుందరి [illegible] చెను భ్రమరము లల
అధరము [illegible] మధుర సుధను [illegible]ల్పుటను గనుగొని
భయము[illegible] [illegible] బాధ నీకదేమి తెలియు?

తెల్లవారి [illegible] తెలియక [illegible] నిదురబోతి
నీలి [illegible] నిర్మలమగు నేల పైని
నల్ల[illegible] [illegible]మాడు [illegible] వచ్చి
కలువ[illegible] [illegible] కదుపు సాగె నేమి చెలుదు?

ఇటు [illegible] వివిధ[illegible]ముసను వ్యథను జేయు కింకమీద?
నల్లనైన రూపుజూచి నివ్వెదనని దలచు వేమొ?
నవ్వను ప్రభు [illegible]జూచి నాదు భాగ్యమని దలచెద?
[illegible] నాకు [illegible]స్వామి? వనరంగుల వెలుగు [illegible],

జ్యోతి నేల విడిచితివిటుం ?

జ్యోతి నేల విడిచితి విటు, జ్వాల నేల విడిచితి వటు,
నంత వెలుగలేని నీకు యింత గర్వమెందులకిక,

నాడు ప్రభుని శుద్ధబ్రహ్మ సవ్యతేజ మొలికితివిగ
ఇప్పటు గలవు నారిపోవు నల్పదీపకళిక వోలె
నాడు సుప్తి యమరసుఖము నేడు దుఃఖ యనుభవములు
ఇంతనైన విశ్వవిభుని వంకలేక భజనసేయు,

ఒనర నాడు వేదమందు ఓంకారము వలె వెలిగితి
పల్లెప్రజలు పొందు మోటు పదమువోలె నేడుగలవు,
నాటి నిత్యసుఖముతోడ నేటి స్వల్పసుఖము గనుము
కంటినీరు గార్తువేల, కమలనాథు నాశ్రయింపు,

నాడు ఋషులు ప్రభుని దలచు నపకవనము వోలెను గలవు
అరయ నేడు పామరజన యశ్లీలము వలెనుగలవు
శుచి మలినపు తారతమ్య చోద్యము లివి తెలిసెనుగద,
అహము నిన్ను నింతచేసె నహంకారమును హరిభజింపు

సుఖములవలె నాశలేక ప్రభునిపదము లొదిలితివిటు
సుఖము దొరుకదాయె నీకు దుఃఖములలో తగులుకొంటి
సుఖము దుఃఖ పాప పుణ్య సుడులనుండి దరికిరాక
వలనులబడిన చేపవోలె వగచి యెగిరిపడుదువేల,

అహము విరిచి నమ్రతలను నాత్మబోధనలను వినుచు
జగతి సుఖపు టాశలేక జాగృతివయి నడిచిపొమ్ము,
మంచిపనుల నాచరించు మధురవ్రతము స్వీకరింపు,
సర్వలయుడు దరిగొని నిను సర్వమందుఁ గలిపివేయు,

పూవువోలె నవ్వరాద!

పూవువోలె నవ్వరాద పులకరించి పోవరాద
చిగురువోలె పసుపు చింతలన్ని బాపరాద

పూవుల చిగురులను దెచ్చి పూజలెన్నో జేసితి నిను
ఎన్నో ఎన్నో విరచిగొప్ప రేయిబవలు కొలిచితినిను
పెదవి కదిపి నాదు మదిని సన్నిధులను జిలుకవేల?
నవ్వు నవ్వి నడుమంగని పువ్వుల వి. చిమ్మవేల?

పగటి కలువపుష్పమువోలె ముంతిమేల? బిగువేల?
నేలజూచు పసుపువోలె నేలజూపు లేలస్వామి?
నవ్వు నవ్వి ... అమృతవచనములు చిలుకరాద
నవరాగము ... ఇంత ... మాధురాద?

తరగని సంధ్య రేఖలవలె ఉల్లసితమౌ మనకతేల
కాలనిధిని ... నక్షత్రమువలె వెలుగరాద
కరుణ నాలోని ... మాలమువలె మురిసిపోదు
నీదు నిండు సొగసు ... విందారగించు దోయిలింగు

పిల్లగాలి పొలధాగనలె ప్రియవచనము లాడరాద?
... గు ధారవోలె పరిహాసితము లాడరాద?
నవ్వటున్న మోము నీదు నవ్యకాంతి సొబగుజూపు
దివ్య చక్షువులతో నిన్ను దీప్తిమీర దోచుకుందు

చుక్కలవలెను దూరముగను ప్రాకృయేల తిరిగెదవటు
తెరలుపెనుచు ... గొల్లభామ రీతి
నాట్యవేదికెక్కి భరతనాట్యరీతి జూపలేద?
పలుకుబేల? తెలుపవేల? ముచ్చటలను తీర్చరాద?

వినయ వాక్యము

పదునెనిమిది వర్షముల క్రిందటి విషయము. శ్రీ, శే. పగిడిమర్తి రామకృష్ణయ్యపంతులుగారు తెలంగాణమునందలి నల్లగొండజిల్లా నక్రేకల్ సమీపమునగల చెరుకుపల్లి నివాసులు, ఆగ్రామ పురోహితులు, కారణాంతరములచే వారు విజయవాడయందుగల బ్రాహ్మణవీధిలో నివసించుచు, పౌరోహిత్యవృత్తిచే జీవించిరి,

శ్రీ రామకృష్ణయ్యపంతులుగారు పండితులుగాని, కవులుగానికారు కాని భారత భాగవత రామాయణాది బహు గ్రంథములందలి పద్యములు, కీర్తనలు వారికి కంఠస్థములు, రామదాసు, కబీరుదాసు మున్నగు భక్తవరుల గీతములను వారు శ్రావ్యముగా పాడుకొనుచుండెడివారు. శ్రీరం పాటలు, కూచిపూడివారి యక్షగాన కీర్తనలు వారికి నిత్యపారాయణములు, పరమేశ్వరుని మనసార నమ్మిన భక్తులు.

అనాథుడనైన నన్ను పుత్రప్రేమతో వారు పెంచి పెద్దజేసిరి. వృద్ధాప్యపు చివరిదశలో వారువ్యాధిగ్రస్తులైరి. వారిస్వగ్రామమైన చెరుకుపల్లికి వారిని తీసికొనిపోయి నేను సేవ చేయవలసివచ్చినది. ఆసమయమందు వారు భగవంతుని గూర్చి అనేకములైన కలవరింతలు పలవరింతలు గావించెడివారు. వారి స్వగతములనుండి వెలువడినవే యీ భక్తి గేయములు. స్మృతిహీనమైన యాదశలో వారు గానించిన మధురప్రలాపములను, సుగంధవచనములను, పూవులుగా యేరి మాలగా గ్రుచ్చితిని వారి స్మృతి చిహ్నముగా నేటికి పుస్తకరూపమున ప్రకటించితిని,

ఇందలి గేయముల మధురభక్తితోగూడి రాగయుక్తములై పాడుకొనుటకు వీలుగా నున్నవని భావింతును. ఈవిధమైన నాయత్నము రసజ్ఞులకు యేమాత్రము భక్తిభావము రసానందము గలిగించినను నాకృషి ధన్యమైనదిగా భావించుకొందును,

విధేయుడు,

ప్రచురణ కర్త.

[illegible] ప్రియసఖి [illegible]?

[illegible] ప్రియసఖి [illegible] వినుమా [illegible]
వి[illegible] చేయుచుంటి [illegible] గడచెను

[illegible]
[illegible] నొంచె [illegible]
[illegible] నొం[illegible]
చిం[illegible]నొంచి [illegible]

నరిగ పొగ [illegible] కొ[illegible]
అలలతో [illegible] వేసి [illegible]
నా [illegible] వేసి [illegible] దేమి?
నాదు [illegible] గను [illegible] గాద?

తిన్నె[illegible] కొనును?
తన [illegible] లెనసుచు
ఏయు [illegible] లివియె
నాడుకో[illegible]

కలలనేల [illegible] వేసెవిటు?
ఈ[illegible] పటల యుటుల
[illegible] వీచుచుంటి
కనులు [illegible] దాచులావ.

ప్రియసఖిఁగు నన్ను విటాల ప్రేతముపరె తేయదగున
వేల పర్వములు విటు నను పేడపేయటోటు కలది
అరిగిక[illegible] మరిపోతి
విరహమనగ విట్టిచ [illegible] మింతనైన

కలకాలము నుండి ఋషులు

కలకాలము నుండి ఋషులు కనగలేని నీదు రూపు।
అల్పబుద్ధినైన నేను నలసి యెటుల జూతు స్వామి॥

వసుధయంత గానబడెడు వస్తుజాల మంతగూడ
అణువుల సమ్మేళనమట। యణువులు పరమాణువులట॥
పరమమైన యణువునందు పదవిదీర్చియుండు వంట
అణువుజూడ జాలను పరమణువు నెటుల గనుగొనెదను॥

సకలమునందు గిరులపైని నదులపుణ్య సలిలమందు
నల్లరాతి శిలలయందు పాలరాతి ప్రతిమలయందు
నీ విరూప విమలఛాయ నిర్మలముగ నిలుచునంట
కోరియిల్లు కదలలేను కొండకోన లెటుల బోదు॥

కానిపించు వ్యోమమందు గానబడెడు ఇనుడుగాక
కోటిసూర్య కాంతిగూడి కోటిసూర్యులుందు రంట
కోటిసూర్య మహసుల మతి కోరి దీప్తి నిత్తువంట
దీపమునికి జూడజాల। దివ్యమహసు లెటుల జూతు॥

శక్తి నిలిపి సత్యమందు రక్తికెందు యోగులందు
యజ్ఞయాగ తపములందు యాజ్ఞికజన ధ్యానమందు
తపములందు జ్ఞానులందు తత్త్వమందు నుండువంట
యజ్ఞయాగ తపసు లేచట। అయ్యో। అయ్యో। యెచటనేను।

అల్పులందు నల్పరప్రభు। ఘనులయందు ఘనుడనీవు।
మనసునిల్పి విన్నపజేతు మర్మమెరుగు యుక్తిలేదు।
దివిభువిని నిండియున్న దివ్యప్రభల వెదుకజాల
పక్షపాత దృష్టిబాపి భవబంధము దొలగజేయి।

[illegible] నీ తలపులు

[illegible] నిజముగాదు [illegible]
[illegible] నిజమును తెలియగ [illegible]

[illegible] నుంటిన [illegible]
[illegible] కాంతిలోందు [illegible]
[illegible] నీ [illegible] తలపు [illegible]
[illegible] మనసు [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] యెట్లా [illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] సంగీత నే [illegible]
[illegible] సంచలనము దలతు [illegible]
[illegible] మాడి [illegible]
[illegible] నిటులంటివి

[illegible] గూడ [illegible] నగుచుంటి
[illegible] సూచిత్రో [illegible]
[illegible] మగపు [illegible] మ్రుల [illegible]
[illegible] పలుకుటకు [illegible] పరసలిందు

ఎంతదూర మీ పయనము ?

ఎంతదూర మీపయనము, ఎంతకాల మీ ప్రణయము,
వెలిగి హర్ష శోకములతొ జలధినీదు ఇన్నినాళ్లు,

పూవుపూచి రేకవిరిసి పులకరించు నాదుమదిని
తావిరూపు నన్నుజేరి తనువు పరిమళింతు వేళ,
క్షణము నిలిచి తనులు కలిపి కలగి వేగ జనెదవేల,
తాపమునను వాడిరాలి తనువు ధూళి గలుపుచుందు.

నింగివీధి మేఘమువలె నిలిచి తిరుగు నాప్రియతమున
హృదయవీధి మెఱపు మెఱసి సదయహృదయ దర్శనమిడ
తనులు దెలిచి జూచునరికి తనుమరుగయి దాగెదవెటొ
కంటినీటి శోకములను గరిగి భూమి తడుపుచుందు

శుభమిరూపుదాల్చి నేను పులకరించి జూచునరికి
నీలమేఘ శ్యామునవలె నింగి నాట్యమాడెదుగద
తావుజేరి సేదదీర్చి దయనుతలప వెందుబోతి,
మాతవంటి వలపుతోని సుగంధ్రవణము మెందులకిది,

వనముదాటి గిరులుదాటి శూన్యమునకు పోవు నాదు
పీతరూపు దాల్చినన్ను ప్రీతవెందుతీర స్వామి,
దారికాచి ఎదురునిలిచి దయమదలచ వెరతులేకిటు,
ఎందుకిటుల నెంతదూర మీ పయనము నేను నీవు,

తప్పు నేను తెలిసికొంటి తగువులేదు నీకు నాకు
నీవు నేను నేను నేను అనుకొనుటయె నాదు తప్పు
తర్కించుదు మనసు నిన్ను నాలయంద జూడదగున,
వలయందుమున్న నిన్ను కంటితోడ జూడదగున,
చేతలెత్తి మ్రొక్కుచుంటి, స్వీకరింపు కరములివి,

కంటిశోక ధారలేల?

కంటిశోక ధారలేల? కరుణించి కావుమేల?
నేడుగాక రేపు చూపు నీరసించు దేల ప్రభూ?

యుగయుగముల బంధనమిది జగమయిన ప్రభు దేల దలచు
అలిగి మనసు మానసు గదా? యింతలనేల జేయవు రాదా?
ఏల నలిగె నీవు ఎరిగినా? ఇటు పిలిగెను దెలిసికొనవు
కంటి నీరు నాలుక కరుణ గలుగు నిను జెందక భ్రమ

ఏమి తప్పు జేసినావా, యెటుల నీవు దిరిగినావా
అందు బటుల మోము త్రిప్పి ఎంతలక జెందె నీదు విభుడు
తప్పు దిద్దు కొనక నీవు తగువు జేయదగును యిటుల?
తప్పు దిద్దుకొనుము ముందు తదుపరి హృదయశోక మొలుకు

ఎవరికి నీవు లిలను గలవు, ఎంతమంది జనులు లేరు?
వారలెల్ల ప్రియ సఖులైరె స్వామివారి భర్త, హర్త
వారలెల్ల నీవలె యిలా పగలు జెంత జూడలేవ?
ఎందుకింత యిరకటములు? పతి సతివ ప్రభువు నీవు?

కంటిధారలొలుక మాను కరుణ గలుగు ప్రభుకు నిజము
నిశ్చలమగు భక్తితోడ నిలుపు మనసు ప్రభుని దలచి
వేదనలను శోకములను వలపించుటలన్ని మాను
నిర్మలమగు కొలనులోని నీరజమువలె కాంతి తొలుకు

మలిన భ్రమలను విడుము, మాధురిమలు తొలకరింప
బొట్టు దిద్దుకొనుము నుదుట చెట్టువోలె పచ్చ నగుము
ఈ విరాగ పరిహాసములతో నిటుల ప్రభుని చేరలేవు
కామమును త్యజించి నిలుపు కంటిముందు నిలుచు విభుడు

ఒక్క శపథ మూనితి నిదె

ఒక్క శపథ మూనితి నిదె ఒక్క వ్రతము పట్టితినిదె
నిన్ను జూచు నంతవఱకు క్షణము శాంతి నొందననుచు

అలలవోలె పొంగులెత్తి అహరహమును నినుదలచుచు
శీతకాల మేఘమువలె శీఘ్రముగను బరువులెత్తి
ఆ దిశలను నీదిశలను అంతట నిను వెదకుచుంటి
నీ కొఱకయి యీ యిడుములు నీ కొఱకయి యీ సొగయుట

అపరకను ఈ పరకను అరనిమసము శాంతిలేక
విధినిరామములను మఱచి నినువులేక చింతనంతొ
పిచ్చుకెటుల గూడుకొఱకు ప్రిదిలి బాధనొందినటుల
నేనుగూడ నటువలె ప్రభు। నీకొఱకయి కుందుచుంటి

దూరదూర సీమలందు దుర్గమమగు కొండలందు
మధువనముల పుష్పములలొ మధువునంత ప్రోవుజేసి
తేనెటీగ యెటులగూడు తెచ్చురేనె శాంతిలేక
అటువలె ప్రభు నీకొఱకయి అహరహమును దిరుగుచుంటి

వేగుచుక్క పొడవగానె వేగలేచి వినుతిసేతు
మేలుకొలుపు పాటపాడి మిగుల నీదు భజనసేతు
స్నాన సంధ్య జపముచేత సావిత్రి స్తవముచేత
దినమునంత నీదుస్మరణ దీనుడనయి సేయుచుందు

సజ్జనులతో స్నేహమాయె సాధువులతొ సంగమాయె
నిదురబోవు నంతవఱకు నీ గుఱించి తలచుటాయె
చేసితి శపథమును నిన్ను జేరువఱకు నాగననుచు
నా శపథము నెగ్గజేయి నాకు శాంతి గలుగజేయి।

తీపి మాటలేల స్వామి?

తీపి మాటలేల స్వామి తియనైన హృదయమేల,
వాంఛ దీర్పనంత తీటిల వాక్యములను బలుక నేల,

నవ్వుచుండు వెపడు నీవు నవ్వుమోము వెలుగు క్రింద
క్రీగంటను జూచి నన్ను క్రీడతో నుసి గొలిపెదవు
పరవశించి పులకరించి పరుగున నిటు తరలి రాగ
చుక్క వోలె దూరముగను చూపు కంద వెందుచేత,

అల విరిసిన సుమము నిచ్చి యతి వినయపు వలపు దెలుప
అధరము హస్తము ద జూపి యటులె జరుగునని బలికెదు
ఏది నీదు మాట నిజము; యెటుల నమ్మియూరకుందు,
మాట నిలుపుకొనని నీదు మంచి తనము చేల జెపుమ,

మురళి మోగి నాదు మదిని మూర్ఛలేల దేపెదవిటు,
రాగ గీతి బాడి నాదు మతిని యేల లెంచెద విటు
దాసిలొగ్గి నన్ను నేడ జెర్చెను నను నీదు హృదికి
ఎదలి యదిరి లో అదుటుంటి యార్ద్రమున ఘోషవోలె

తీపిమాట వింత వినను తీయనైన మురళి వినను
ముగ్ధను నవ మోహనముగు సుఖ శిఖలము జూడ వింత
నాదు ప్రేమ దెలియ బటున పటన సేయ శ్రేయమవలె
మాటలేల వేయి యింక మాటలు సరి నీకు నాకు

అయిన నొక్క మాట స్వామి అరయుమింక వినతి సేత
నోట బలుక లేను గాని నాకులు తేట మరిని యెపుడు
ఒలుకి నను చు నే బలికిన పలుకు నిజములని దలపకు
పలుక లేనినాడు నీతో పలుకె యాగెనని దెలియుము

వేడ్క కొఱకు గాదు స్వామి

వేడ్క కొఱకు గాదు స్వామి వేడి నిన్ను పిలుచుట యిటు
పూవుతేనె పుప్పొడులను గ్రోలిన వింజామరలివ్వ

తరులకొమ్మ కొమ్మలందు తరుణమునగు మొత్తలందు
పూచిన పుష్పరేకల మధుపుష్పమయ్యె నా హృదయము
వేడుకకయి గాదు స్వామి వేడి నిన్ను పిలుచుట యిటు
సుందరమగు నాదు హృదయ చందనమును పీఠమివ్వ

నింగినీలి యంబరమున నిలుచువేళ తారలందు
చందమామవంటి పూర్ణ చాటుకల నా హృదయము
ఆటలాడగాదు నిన్ను నరుగుదెంచుమని పిలుచుట
పూర్ణహృదయ బింబమునిడి మూర్తి జేయ నీ పదముల

ఉదయసంధ్య మసకలందు కదలు వెలుగురేఖలందు
సుప్రభాత అరుణబాల హరికిరణము నా హృదయము
రాసక్రీడ సలుపగాదు రతులనిన్న కోర్కెగాదు
రుచియగు నా హృదయరేఖ కుంభమందు గలుపుటకయి

నింగిపుడమి కలిసే క్షితిజ సంగమమున సుందరివలె
అందమైన వనరేఖా సుందరిముల నా హృదయము
ఆశతోమె దీర్చెడుగ నరసిగాదు నిను పిలుచుట
అందములను నాదు నీదు సుందరమున గలుపుటకయి

ఈ విరహము వేదనముల పిలుపు విన్న నే పిలుచుట
మత్తుకొఱకు గాదుస్వామి మరులుకొంది గాదుస్వామి
కోర్కెకొఱకు గాదు లేక కోర్కెదీర్పమనియు గాదు
కొసను మిగులకుండ నాదు కోర్కెలన్ని త్రుంపమనుచు

నీదు తప్పు లెంచవేమి ?

నీదుతప్పు లెంచవేమి? నీ నడతల మార్పుకోనవు
ప్రభుని తప్పులెంచువేల? విభునినింద చేయువేల ?

నిశ్చలముగ మనసునిలిపి నిండుప్రేమ నిలిచినావ?
నిర్మలముగ మదినిదలచి నీదుస్వామి దలచినావ ?
నోటస్వామి యని బలికెదు నెటకో మనసు సంపుచుందు
ఇదియభక్తి? కాదు కాదు - ఇది చపలము వికృతమగును

లోకచింత నాదిలితినని లోలత బలికెదవు నెపుడు
కోర్కెలపయి పెనుగులాట కూర్మి నిలుపదొక్క క్షణము
క్షణము మౌనమూనవుకద మనసులోని కదలికలను
కోర్కెలెన్నొ కోరికోరి కొంతలెన్నొ యెక్కుదవిల

ఎంతమంది మానవులతో నెంతచిత్ర స్నేహమిలను
మాటలెన్నొ బలికెదవిల మధువులెన్నొ నొలుకుచుందు
పరులమనసు నొచ్చునటుల పరుషపదము లెన్నొబలికి
కంటనీరు గార్చునటుల గాయిచిచ్చు వెట్టెదవిల

చీమచిటుకుమని గుచ్చిన చిరుపేవు వెందుచేత ?
పాముజూచి వెఱపునంది పారిపోదు వెందుచేత?
పక్షిపైరు ప్రాణకుండ పరగ మంచె నెక్కితివిల
ఇన్నియాశలుంచుకొనుచు విభునిచేర గోరదగున ?

అవునుస్వామి నాదెతప్పు ఆత్మపలుకుమాట నిజము
నిశ్చలముగ నిన్నుదలచి నిముసమైన గొలువలేదు
కోరికలతో యాచనలతో కుందుచుంటి లోకమందు
నిందలాడు తప్పునాదె నిలిచితిని శిక్ష విధుమ

ఏ భగవతి చేతిచలువొ!

ఏ భగవతి చేతి చలువొ, యే పరముని తిపి చూపో,
ఈ జన్మమున నాదు కోర్కె యీ విధముగ సఫలమాయె।

తనువు నంత రోమ మెత్తె కనులయందు కాంతి హెచ్చె
మదిని గలుగు చిక్కులంత బాసి క్రొత్తదనము వచ్చె।
గత దినముల నాటి దుఃఖము గాసరావు ఎటు జరిగెనొ,
పూవు వలెను విరిసి నేను పులకరింతు రెందుల కిటు?

నాది యనెడి భావములిక నాశమొందె నాదు మదిని
'నాదు లేదు' అనెడు మాట నవ్య పథము దొరికె నాకు।
చిదిమిన దీపమువలె విత్త కాంత గోచరించె
ఇట్టి త్యాగ సద్భావము ఎట్టి దివ్యదూత చలువొ,

విత్త రహిత సుఖమునందు నివసించి బహు విధముల
భక్తి యనెడి పవిత్ర దివ్య పథము నేడు కానిపించె।
స్వచ్ఛ విమల గంగవోలె సత్యమైన బలము దొరికె
భక్తి యనెడి మధురలతను శక్తి మీర నిచ్చిరెవరొ?

కోరికలను కొసలు తెగెను క్రోధమెడంగ దూరమేగె
శ్రీ పదముల నాదు మదిని నిండులాగె సుందరముగ।
ఇంద్ర నీలమణుల వలెను చంద్రకాంతి సోనలవలె
పాలమీద మీగడవలె భక్తి పక్వమాయె నేడు।

విమలమైన నాదు మదిని వింత స్పందనలు గలుగును
జగతి పైని జగతి కర్త జాగృతుడై రక్షిలేదు।
పరమ పురుష! నీదు భక్తి సగవరించి దప్పితి స్పృహ।
చిత్తమందు కరుణ దలచి శ్రీ పదముల చేర్చుకొనుము।

వరము లడిగి వ్యధనుజేయం

వరములడిగి వ్యధనుజేయ, వాంఛలడిగి భ్రమంగదీయ,
విడువకుండ నన్ను ధరను నీటబూదిజేసి గలుపు.

అంబరమున తారవోలె వెలుగకోర్కె లేదు స్వామి,
చుక్కలందు చంద్రునివలె జొక్క నాకు శక్తి లేదు,
దివ్యకిరణ మండలమున దీప్తనవగ శక్తి లేదు,
నన్ను ధరణి జన్మనీక నాదు బావు మాపివేయి.

వరము లిత్తువేమొ నీవు వరముల మఱి నేమగుదును,
మత్తునగుదు మత్సరమున మదముజెంది వ్యవహరింతు,
కన్నుమిన్ను గానకుండ కఠినమనసు నయ్యెదనిక,
మొదటికొత్తు భ్రష్టుడనయి మోముద్రాల జనులునవ్వ,

లోకనాథ, తెలిసికొంటి లోకమందు భక్తజనులు
కోర్కెలంటి సుఖములంటి కూర్మిమోద ముందలేదె
నేను సుఖము అందగలనె నీవరముల కీవసంది,
వరములేల విశ్వభర్త, వచనమిమ్ము కరుణజూప

కనుట వినుట కాదు స్వామి, గలిగినమది యనుభవముల
పొందుచుంటి కావున నిటు కోరుచుంటి యెదుర నిలిచి
వరములొద్దు, కోర్కెలొద్దు వరుసలెన్నొ కలువవోకు
నీవెనాకు వరసవావి నీవెనాకు దిక్కుమొక్క

వాకసుడవు నీవు నాకు వ్రాయుచుంటి నాదు వీలు
కర్మబంధనముల నీకు సర్వ మర్పణములనంట
పంచభూతములను గలుపు వరగ నాకు జన్మనీకు
నాదునాత్మ విమల సుమము నవవిధులగ స్వీకరింపు

తెలుపన దిక యేమి లేదు !

తెలుపన దిక యేమిలేదు శేటబలని విన్నవింప
వివరముగను నాదు కథను విశదముగను దెలిపితి కద

లోకమందు నెవరులేరు। లోకు లెవరు నాకు గారు
ఆత్మజనుడు నీవె నాకు నంచు దోసి లొగ్గితినిటు
కథను దెలిపి చింతి వఱకు కరుణ గలుగ గావ మంటి
పూవు దళము చేర్చి పేర్చి పూలమాల గట్టినటుల

నీదు నామ స్మరణ దప్ప లేదొక పని వేఱు నాకు
నీదు కరుణ సోకు వఱకు నిరతము విడె నా పనియని
ఇంక నెటుల విశద పఱతు? విది పలుకనె దెలుపలేద?
తనర పూస పూస గ్రుచ్చి దారమునకు జేర్చినటుల।

నీయనంత గుణగణముల నిత్యము నిటు బాడెదనని
విసుగు జేరునంత వఱకు నిదుర బోవ ననుచు నీకు
ఎన్నిమార్లు వినతి జేసి వినయ మొప్ప దెలిపితి గద।
పాపనోరిని జేర్చి తల్లి పలుకు పాట నేర్పినటుల।

పాతపాట పాడ జాల। పాత పలుకు పలుక జాల।
పాత కథల దెలుప జాల పరవశింప నీవు నేమ।
నా మనసున యేమిగలదొ నియము మీర దెలిపి తెపురా।
చెప్పి జెప్పి విసుపుబుట్టె చెవిటివాడ వేమొ స్వామి।

మఱల దెలుపుచుంటి స్వామి। మదిని గలుగు వాంఛ యేమొ
ఇంద్ర పదవి సుఖము లొద్దు చంద్రకాంతి సు ప్తు లొద్దు।
మఱల మఱల జన్మ నీకు మఱల మఱల వ్యథల నీకు
అసలు నేను లేక నీలో నంతరింతజే ఖ స్వామి।

ఏ స్థలమందు నీవుగలవో!

ఏ స్థలమున నీవు గలవో యాస్థలమున నేను జేరి
నీదు నామములను బలికి నీపదముల సేవఁజేతు

నీలి మేఘములను నీవు నిలిచియుంట జూచి నేను
వనమయూరినయి నటనము నొనరజేయు చుంటినగర
నాదురూపు, నృత్యగీతి నాట్యరీతి నచ్చెనుగద
నాదుభక్తి నీకు దెలియు నచ్చుకెటుల యందుంచుసి ప్రభు

నునుమృదుంపు మధుపుగనలు సూక్ష్మముగను నిండుజూచి
భ్రమరమునగు తూలి భక్తి భావగీతి బాడుచుంటి
నాదుభక్తి గీతినచ్చి ననపులకలు గలిగెన మరి?
పులకరింపు గలిగినదని పూవుదెలుపు చున్నది పర

మధువసంత ఋతువునందు మదనుదవయి యుంటజూచి
కోయిలనయి మధువనమున కుహూకుహూయని కూయుచుంటి
నాకుహూ కుహూ స్వరములందు నవరసములు విరిసెన ప్రభు
విభవకేమి, నవచిగురుల విందు నివ్వ కలురంపగ

నేను నీకు సేవకుడను, నీవు నాదు స్వామివయ్య
అగ్నిహోత్రమునకు దర్భ యాజ్యములను ద్రోనుజేతు
మోత బరువులన్ని నేను మోసిసేవ జేసెదనిక
ఉండమన్న చోట నుండి యూడిగములు జేయుచుందు

ఓంకారము స్వామి నీవు ఒక్కనాడు వేరయితిని
నీపదరజకణము నేను నీయఖండ లేఖనేను
నిను విడుచుట సంభవించె నేనెఱుగను శాపమేమొ
నినుచే కలిసిపోవుట యిక నిజము నాదు లక్ష్యము ప్రభు.

విజయ మంగళమును గూర్చు!

విజయ మంగళమును గూర్చు విశ్వ జనుల కందరికిని
ఉన్నత పథములను నడుచు నూహ గలుగ జేయు స్వామి

విమల స్వచ్ఛ శ్రీ కరమగు నమల పూర్ణ హృదయ మిచ్చి
జ్ఞాన పథము నందు నడుప జాగృతులను గలుగజేయు
లేమి హింస పీడ లిల లేశమైన మిగులకుండ
నీవు దిద్దుబాటు చూడు నిత్య సుఖము గలుగజేయు

ఉత్తమ మగు లక్ష్యములను ఉన్నతాశయముల నంద
విడువని దృఢ దీక్ష గలిగి వెలయునటుల దీవెనిమ్ము
శూన్య హీన భేదభావ ములను నుండి దరిని జేర్చి
పూర్ణమానవులుగ మమ్ము పొసగజేయు పూర్ణపురుష

మనుజకోటి కంతటికిని మనుగడ శాంతి సుఖము నిచ్చి
జీవన శివ పథమునందు జీవితమును నడుపు నటుల
దానవత్వ దుష్టశక్తి మంతరింప ఈ పుడమిని
స్వర్గసీమ జేయుమిలను సర్వజనులు సంతసింప

సత్యము శివ సుందరములు సర్వ సృష్టి నిలుచు నటుల
నిత్య సత్య సదా ప్రేమ నిర్మలముగ దెలియు నటుల
అజ్ఞానమయము దొలగి యంధతమస మపహరించి
పావన మగు మార్గములను పథము జేర దారి చూపు

నీదు బిడ్డలము ప్రియులము నిర్మల మగు వేడికోలు
నీయనంత దివ్యశక్తి విజయము దెలియ కరుణ జూపు
భువిని దివిగ జేసి మమ్ము పూర్ణమానవులుగ దిద్దు
విజయ మంగళమును గూర్చు విశ్వజనులు మోదమంద